లకిటవర శ్రీ వేణుగోపాల శతకము

13206

ఓమ్ తత్ సత్

జ్ఞాన, వైరాగ్యానంద, సుబోధామృతంబగు

లక్కవర
వేణుగోపాల శతకము

మరియు శ్రీస్వామివారి దేవాలయ బాహ్యాంత
రార్థవర్ణనయు శ్రీమంగెనవారి వంశా
వళి వర్ణనయు గలవు.

రచయిత

శ్రీ భగవత్కవి

లక్కాకుల వేంకటరత్నాఖ్యదాస్

ఇది

లక్కవరపురవాస్తవ్యులును, సకలగుణసంపన్నులును శాంత
శమదమాదిధర్మ సత్యపవిత్ర నిష్ఠులగు

శ్రీయుత మంగెన గురయ్య బ్రదర్సు వారి

ధనసహాయమున

రాజోలు

శ్రీరాధాకృష్ణా ముద్రాక్షరశాలలో
ముద్రించిగ్రంథకర్తచే ప్రకటింపబడెను.

మొదటికూర్పు
1000 ప్రతులు.

1937

భగవద్గీత సంకీర్తన యను శ్రీకృష్ణ
నవరత్నమాలా
నిత్యస్తోత్రపాఠము

—:O.—

శ్లో॥ సర్వోపనిషదోగావో దోగ్ధా గోపాలనందనః। పార్థోవత్సస్సుధీర్భోక్తా దుగ్ధంగీతామృతంమహత్॥

తా॥ ఉపనిషత్తులన్నియును గోవులు। పాలుపితుకువాడు గోపాలనందనుడగు శ్రీకృష్ణపరమాత్మ। అర్జునుడు గోవత్సము గొప్పదగు గీతామృతమె (పాలు) దీనిని త్రాగి అనుభవించువారు బుద్ధిమంతులు.

(గీతాస్మరణానందము)

గీతాస్మరణానందమ్। పాతకహరణానందమ్। క్షితికిది బ్రహ్మానందంబను శ్రీఖ్యాతిగ పరమార్థం భగవత్॥గీతా॥

శ్రీకృష్ణార్జునసంవాదమ్। శ్రీకర నుతకృష్ణార్జునసత్ప్రియదమ్। సీలోకత్రయ సుబోధ్యమ్ లోకాలోక పవిత్రమ్ శ్రీప్రబోధ్యమ్॥గీతా॥

ఉపనిషద్రహస్యానిర్దిష్టమ్ శ్రీ। ఉపదేశామృతసత్కృత్యమ్। నాపద్బాంధవశ్రీకృష్ణుం డీప్రపనిమనకూను పదిష్టమ్ స్పష్టమ్॥గీతా॥

అద్వైతామృతవర్షం। అష్టదశాధ్యాయా ఘనహర్షమ్। సద్యశతాభవనిర్మోచన్। నిత్యత్వంబీస్వత్రికాశకమా॥గీతా॥

సంసారామలవిమోచన్। మహావ్యాసోభగవాన్ ఋషిసద్వచనమ్। జలస్నానాదినదినమలనిర్మోచన్। సకృద్గీతాంభసి స్నానమ్ సంస్మరన్॥గీతా॥

ఓమ్। తత్సత్

భక్తి, జ్ఞాన, వైరాగ్యానంద సుబోధామృతంబగు

లక్కవర

శ్రీ వేణుగోపాలశతకము

ఇందు

శ్రీస్వామివారి వర్ణనయు, శ్రీమంగెనవారి వంశావళి
వర్ణనయుశ్రీ భగవద్గీత సంకీర్తనయు గలవు



రచయిత

శ్రీ భగవత్కవి:

లక్కాకుల వేంకటరత్నాఖ్యదాస

లక్కవరపురవాస్తవ్యులును, శ్రీమంతులును అగు
శ్రీయుత మంగెన గురయ్య, వేంకటనృసింహమూర్తి గార్ల
ధనసహాయమున

రాజోలు

శ్రీ రాధాకృష్ణా ముద్రాక్షరశాలలో ముద్రించి
గ్రంథకర్తచే ప్రకటింపఁబడియె.

1937

దయతో పండితవర్యులొసంగబడిన
అభిప్రాయములు

శ్రీరస్తు. కృతజ్ఞతాసమర్పణము.

—♦ లక్కావర శ్రీ వేణుగోపాలశతకము. ♦—

ఈశతకము సీసపద్యములతో శ్రీయుత లక్కావఝల వేంకటరత్న భగవత్కవిగారిచే హృద్యానవద్యముగా రచియింపఁబడియె. స్థాలీపులాక న్యాయముగాఁ బరిశీలించి కాంచితిని. భక్తిరసపరిపూర్ణములై వర్ణనీయములై పద్యములు మనోజ్ఞములుగాఁ గాన్పించెను. మరియు శ్రీమత్కస్తూరి రామచంద్రకవిచంద్ర ప్రభృతిభక్తమునీంద్రులవలనఁ బరిష్కరింపబడి వందనీయములైనవి. ఈశతకపుస్తకముద్ధరించు శ్రద్ధాళువులకు నిద్ధలోకాభీప్సితమ్ములెల్లఁ బ్రసిద్ధసిద్ధమ్ములై యిహపరసుఖమ్ము లొసగుఁగాక.

కం॥ తనుధనవిభవము లచిరము
లనుసూక్తి నెఱింగి భగవ ♦ దర్పకులై ము
క్తిని గంద్రురు భగవత్కవి
వినుతగుణాతంద్రు లుర్వి ♦ వితరణసాంద్రుల్.

రాజోలు,
B. H. స్కూలు
26—8—36

ఇట్లు
యోగానందకవి.
తెలుగుపండితులు.

A Word.

I have seen the Book named 'Lakkavaram Venugopala Satakam' written by Mr. Lakkakula Venkataratuakhya Kavi, who is a friend of mine from a very long time.

He has written this Book in a beautuful and simple style so that every one can easily understand. He has also written about the Mangena family who were the founders and trustees of the temple.

I am very much pleased with his style and efficiency. The outhor is noble and young man who desertes for sufficient encouragement and to publish Books of this knid I pray the Almighty to bless him with long life of prospirity.

Sri Radhakrishna Press }
Razole D/8-2-'37 }

R. Venkanna,
Printer.

ఓమ్

శ్రీపరమాత్మనేనమః



సబోధాత్మరమంసుఖం.

శ్రీభగవత్కవి: లక్కాకుల వేంకటరత్నాఖ్యదాస్

నెల్లూరుమండలాంతర్గత, ఆత్మకూరుతాలూకా

కొల్లూరుపురవరంబున జన్మస్థానము.

తొలిపలుకు

పాఠకమహాశయులారా!

శ్రీమత్పరమపవిత్ర వశిష్ఠగోదావరీతీరంబున తూర్పు గోదావరీమండలాంతర్గత తాటిపాకసీమయననొప్పు రాజోలు తాలూకా లక్కవరపురంబున క్షీరాంబుధియందు కల్పవృక్షంబుమాదిరి స్వచ్ఛంబగు కీర్తిప్రతిష్ఠలతోను అష్టైశ్వర్యభోగంబులతో తులదూగుచున్న శ్రీమంగెనవంశంబభివృద్ధినొందుచుండె నిట్టి వంశాంబుధిచంద్రులచే సద్భక్తిపూర్వకంబుగా జూన్ 1921 సంవత్సరమునకు సరియగు దుర్మతినామ సం॥ వైశాఖ బ ౧౦ బుధవారం ఉదయం గం॥ 8-4 లకు సరియైన ఘ ౬-౩౭ లకు ఉత్తరాభాద్రనక్షత్ర మిధునలగ్నమందు శ్రీవేణుగోపాలస్వామివారి ప్రతిష్ఠామహోత్సవము లక్కవరమున వీరిచే నిర్మించబడిన బ్రాహ్మణఅగ్రహారంబున జయప్రదముగా కొనసాగబడియె నిట్టిధర్మాత్ములగు శ్రీమంగెన సత్పురుషులచే నిర్మించబడిన శ్రీమురళీగోపాలకృష్ణాలయమును శ్రీస్వామివారిని నే నొకనాటి దివ్యసుదినంబున కన్నులపండువుగావీక్షించి బ్రహ్మానందకుతూహలాచిత్తుండనై తీర్థప్రసాదములుగైకొనిహృదయపీఠంబున శ్రీస్వామివారి దివ్యమంగళవిగ్రహమునునిలిపి (మానసీక) ధ్యానము చేయుచుంటి. నావల నీదిగువవిధంబుగా నాచిత్తంబునకు

క॥ పలికెడిది కృష్ణకథయట। పలికించెడువాడె కృష్ణ। భగ
వాన్ యటనే। పలికెద భవహరమగునట। పలికెదవేరొండు
గాథ। పలుకగనేలా॥

యనునటుల నాస్వతస్సిద్ధంబగు పలుకులుగాక శ్రీకృష్ణ భగవానుడే పలికించిన పలుకులగు 180 సీసపద్యరత్నములతో నొప్పి భక్తి, జ్ఞాన, వైరాగ్యానంద సుబోధామృతంబగు లక్కవర శ్రీవేణుగోపాలశతకమను సద్గ్రంధమును లిఖించియుం

సత్యమేవజయతే॥ హరిః ఓమ్॥ ధర్మమేవసుఖదమ్

శ్రీరాధారుక్మిణీ సత్యభామా సమేత శ్రీమత్ వేణుగో

పాలకృష్ణ పరబ్రహ్మణేనమః.

తూర్పుగోదావరిమండలాంతర్గత రాజోలుతాలూకా లక్కవరసత్పురంబున. శ్రీవేణుగోపాల స్వామివారి దేవస్థానధర్మకర్తలును శాంత, శమదమసత్యధర్మ స్వరూపులును సకల గుణసంపన్నులగు

శ్రీమంగెనవారిసత్ప్రవర్తన వంశావళి పద్యరత్నములు

సీ॥ ఏమండలంబున ♦ నింపుగాగౌతమి
ప్రవహించి సస్యముల్ ♦ ఫలమొసంగు
ఏమండలంబున ♦ నీశ్వరిసద్భక్తి
భూతదయాదులు ♦ పుట్టినిల్లు
ఏమండలంబున ♦ శ్రీమాధవునిభక్తు
లలరుచు భజనలు ♦ సలుపుచుంద్రు
ఏమండలంబున ♦ నిందిరాపతిపాద
సేవకులై హాయిగా ♦ సిరులుగంద్రు

తే॥ గీ॥ మహిమనట్టిగోదావరీ మండలమున
చేరియున్నట్టిరాజవో ♦ ల్ప్రాంతగలదు
పూర్ణసద్భక్తియుతులగు ♦ పుణ్యపురుష
వరులనిలయంబునౌలక్క ♦ వరపురంబు.

సీ॥ వేదశాస్త్రపురాణ ♦ విద్యాప్రసంగ
వివేకభాస్వరులైన ♦ విప్రవరులు
మహనీయసత్యధ ♦ ర్మపరాక్రమములచే
భుజబలోన్నతులైన ♦ భూమిపతులు
రమణీయకృషియుగో ♦ రక్షవాణిజ్యము
వరసంపదలుగల్గు ♦ వైశ్యజనులు
బ్రాహ్మణసేవాప్ర ♦ భావజ్ఞులెసుదా
సులునైమెలంగెడి ♦ శూద్రజనుల
తే॥ గీ॥ గల్గియున్నట్టి లకవర ♦ ఘనపురమున
సిరియుసంపద తేజస్సు ♦ చెలిమిగల్గి
యున్నమంగెన సద్వంశ ♦ నుత్తములగు
వీరివంశావళిని వ్రాతు ♦ వేడ్కమీర
సీ॥ క్షీరసాగరమందు ♦ చింతామణియుబోలె
మంగెనవంశమీ ♦ మహిజెలంగు
రమ్యమాకొలనున ♦ రాజహంసయుబోలె
పైడిపాల్గోత్రంబు ♦ బరగుచుండు
నట్టిగోత్రోద్భవు ♦ లధికసత్పురుషులు
సింధుగంభీరులా ♦ శ్రేష్ఠవంశ
మందుదయించెసు ♦ ధాబ్ధిచంద్రుడుబోలె
గంగయాఖ్యుండతి ♦ ఘనయశుండ
తే॥ గీ॥ సత్యశమదముముఖసర్వ ♦ సద్గుణుండు
పరమభక్తుండురుక్మిణీ ♦ పతికిచాల
భక్తిసుబ్బాంబ తనకాత్మ ♦ పత్నిగాగ
వేడ్కనాదంపతులుఖ్యాతి ♦ వెలసిరట్లు

శ్రీ మంగెనవారి సద్వంశావళి.

సీ॥ పరమపుణ్యాత్ములా ♦ వరదంపతులకు శ్రీ
పతియొసంగినవర ♦ ఫలములనగ
పంచపాండవులని ♦ పంచనిర్జరకల్ప
భూజంబులని జనుల్ ♦ భువినుతింప
పరమసద్గుణరత్న ♦ పాదోధులై జని
యించిమించిరి పుత్ర ♦ పంచకంబు
బుధజనసేవయు ♦ భూతదయాదిక
ముగ్గువాలకు గల్గె ♦ నగ్గలముగ

తే॥ గీ॥ అధికసంప్రీతి సిరివారి ♦ నాశ్రయించె
త్యాగశీలత సత్యంబు ♦ ధర్మనిరతి
బాల్యమునునుండివారికి ♦ భ్యాసమయ్యె
భాతృసౌహార్ద్రతయు వారి ♦ పాలిసొమ్ము

సీ॥ ఆసహజన్ముల ♦ యందు సర్వారాయు
డగ్రజుండతుల వి ♦ ఖ్యాతయశుడు
విబుధవిధేయుడా ♦ వెనుకను వేంకట
స్వామియాతనికను ♦ జన్ములగుచు
గురుమనీషానిధి ♦ గురవయాఖ్యుండువి
శాలధీయుతుండు ము ♦ త్యాలనంగ
మరియును వేంకట ♦ నరసింహమునువంశ
రత్నంబులై కీర్తి ♦ రహిజెలంగి

తే॥ గీ॥ రటులకొంతకాలంబేగ ♦ నగ్రజుడును
వేంకటస్వామిముత్యాలు ♦ విబుధలోక
వాసులై కీర్తిశేషులై ♦ వాసిగాంచి
రహహ వారినుతింతు ♦ యవనిజనులు

సీ॥ ఘననిరాడంబన ♦ ద్విసయవిధేయులీ
ధారుణిమంగెన ♦ వారుగారె
దీనులకును విద్య తీరుగాజెప్పించు
వారిల మంగెన ♦ వారుగారె
పండితజనులను ♦ బాగుగాపూజించు
వారెయీమంగెన ♦ వారుగారె
మాతృపితృలయందు ♦మర్యాదసనుభక్తి
పరులసమంగెన ♦ వారుగారె
తే॥ గీ॥ పరమయోగ్యులు మంగెన ♦ వారుగారె
బహుళకీర్తులుమంగెన ♦ వారుగారె
ప్రథితసుగుణులు మంగెన ♦ వారుగారె
పరగగోపాలసత్కృపా ♦ పాత్రులగుట
సీ॥ శమదమశాంతాది ♦ సద్గుణంబులకెల్ల
పుట్టినిల్లగుపుణ్య ♦ పురుషులెవరో
సర్వభూతదయయు ♦ సత్యవాగ్నిరతియు
చిత్తశుద్ధియుగల్గు ♦ శ్రేష్ఠులెవరో
శ్రీవేణుగోపాల ♦ సేవాదికంబుల
సన్నుగాసల్పెడి ♦ భక్తులెవరో
నిగమోక్తముగ సర్వ ♦ నిత్యోపచారముల్
స్వామికిజరిపించు ♦ సాధులెవరో
తే॥ గీ॥ అట్టిమంగెనవంశవి ♦ ఖ్యాతులైన
చిద్విలాసులు పరమార్థ ♦ శ్రీయుతులగు
గురవయాఖ్యసమసత్యస ♦ ద్గుణనిధియన
వేంకటనృసింహమూర్తిస ♦ ద్విమలకీర్తి

శ్రీ మంగెనవారి సద్వంశావళి.

సీ॥ ఎవ్వరిమందిరం ♦ బిందిరాసుందరి
కందమౌచక్కని ♦ యాశ్రియంబొ
ఎవ్వారిచిత్తంబు ♦ లిద్ధ సద్వర్తనం
బులకాటపట్టుగా ♦ భువిజెలంగు
ఎవ్వారిసద్భక్తి ♦ యీశ్వరసంప్రీతి
కారణంబై భువి ♦ గ్రాలుచుండు
ఎవ్వారినడువడి ♦ యెంతియునిహపర
లోకసౌఖ్యదమై ♦ వీకనొప్పు
తే॥ గీ॥ వారెమంగెన సద్వంశ ♦ వార్ధిచంద్రు
లరయ గురవయవేంకట ♦ నరహరులను
వేణుగోపాలుడతిదయా ♦ వీక్షణముల
నిందుప్రీతినికాపాడు ♦ చుండెనిరతి
సీ॥ ధనవంతులైయున్న ♦ ధాతృత్వమున్ సున్న
ధాతృత్వమున్నస ♦ త్యంబుకల్ల
సత్యంబెయమరిన ♦ శాంతంబుగలుగదు
శాంతమున్ననుహరి ♦ చింతయరుదు
నిన్నియున్నను చాల ♦ సుపుత్రమయిల్లాలు
మరియుసత్సంతతి ♦ బరగదెందు
నిట్టివృత్తులకాట ♦ పట్టుగామంగెన
సోదరులందుండె ♦ సుస్థిరముగ
తే॥ గీ॥ గనుకనేసిరిదేవికి ♦ ఘనతగాను
వీరిసంస్థానమందున ♦ వేడుకలర
శైశవక్రీడలలరారి ♦ శాశ్వతముగ
కాపురంబయ్యెగాబోలు ♦ శ్రీపురముగ

సీ॥ భద్రాద్రిద్రిగోపన్న ♦ భాతిహ్యంబుల
లెక్క జూడకనవ ♦ లీలవేల
కొలదని వెచ్చించి ♦ గోపురమంటప
ప్రాకారవాహన ♦ ప్రికరములతో
దివిజులుగడుమెచ్చ ♦ దేవాలయంబును
భక్త శ్రీ వేణుగో ♦ పాలునకును
కట్టించియర్పించి ♦ ఘనతొచురుక్మిణీ
పతికృపాద్రష్టికి ♦ పాత్రులైరి

తే॥ గీ॥ పరమపుణ్యాత్ములైనయా ♦ పురుషవరుల
జన్మమెంతయుసఫలంబు ♦ సర్వవిధుల
పరమపురుషుండురుక్మిణీ ♦ పతికిగాని
యట్టిసిరియున్నవట్టిని ♦ రర్థకంబె

సీ॥ అందియుంటిరిగదా ♦ నందనందనుడగు
వరభక్త వేణుగో ♦ పాలకృతిని
కట్టించితిరిగదా ♦ ఘనతవిప్రిస్థావ్య
మానగ్రిహారంబు ♦ నందముగను
స్థాపించితిరిగదా ♦ శాశ్వతానందమా
దేవాలయప్రతిష్ఠ ♦ దివ్యముగను
నిర్మించితిరిగదా ♦ నిర్మలపానీయ
కూపంబులూరూర ♦ గుర్తుగాను

తే॥ గీ॥ నిలువయారాధననిక్షేప ♦ నిధియనంగ
ఘనతటాకంబునిర్మించి ♦ ఘనతమెరయ
జగతినారామములుబెంచి ♦ శాశ్వతమగు
నిట్టిసత్సంతానంబు ♦ లేర్పరచిన
పరమపుణ్యులుమంగెన ♦ వారుగాదె

శ్రీ మంగెనవారి సద్వంశావళి.

సీ॥ మంచితనాస్తిదు ♦ ర్మదము హుళక్కియ
సత్యముకున్నదు ♦ స్సంగమరుదు
కుత్సితంబిల్లెదు ♦ ర్గుణముకల్లదురాశ
లేదులోభముమిథ్య ♦ క్రోధగుణః
పొసగదెప్పుడుదుఃఖ ♦ మోహదుష్కార్యముల్
దబ్బరమరియులే ♦ దనెడుమాట
దుర్లభమనసూయ ♦ దుష్కరమువిరోధ
మనరాదుగర్వంబు ♦ నసలెలేదు

తే॥ గీ॥ కీర్తిమిన్నందినఘనస ♦ త్కీర్తిపరులు
నిర్మలైశ్వర్యగుణరత్న ♦ నిధులనంగ
జగతిమంగెనవారికి ♦ సద్గుణంబు
లొప్పియున్నవిపరమస ♦ ర్వోత్తమముగ

సీ॥ కన్యాప్రదానాది ♦ కార్యంబులకుసాయ
పడనేర్చిచిత్తముల్ ♦ పరుగులిడును
నిలయముల్విప్రుల ♦ కెలమినినిర్మించి
[illegible] యీయనేరికిచాల ♦ నిష్టమెపుడు
సాదరంబునపేద ♦ సాదలకన్నంబు
దగనిడుకోరిని ♦ త్యవ్రతంబు
భక్తినిశ్రీకృష్ణ ♦ పాదాబ్జసంశేవ
సల్పుకోరికిచాల ♦ సంతసంబు

తే॥ గీ॥ భూతదయయనవారికి ♦ పుట్టినిల్లు
జాతిమతబేధములులేక ♦ సర్వజనుల
ప్రీతినాదరించుటెవారి ♦ ఖ్యాతియనగ
అన్నిసద్గుణంబులెవారి ♦ కెన్నదరమె

సీ॥ సర్వభూతంబుల ♦ సమదృష్టి నెరపుచు
కరుణాంతరంగులై ♦ గనెడువారు
ఆర్యులపాడగన్న ♦ నమితసద్భక్తితో
సర్వోపచారముల్ ♦ జరుపువారు
నయనదృష్టికిపర ♦ నారులడ్డంబైన
తల్లిగాభావించి ♦ తరలువారు
మాతృపితృలభంగి ♦ మహియందుదీనుల
పరికించిదయనుగా ♦ పాడువారు

తే॥ గీ॥ సోదరులవలెహితులను ♦ జూచువారు
దైవమేయని పెద్దల ♦ దలచువారు
అన్నృతమేదశలోనైన ♦ నాడబోరు
పరమదాతలు మంగెన ♦ వారనంగ 14

సీ॥ దండిగానైశ్వైర్య ♦ ముండిమచ్చునకైన
గర్వమూవంతయు ♦ గానరాము
పరిజనకుజీవనో ♦ పాయుంబు జూపును
గన్యాయవర్తన ♦ లాదుబోరు
వ్యవహారములున్యాయ ♦ వర్తులై సలుపుచు
కుంభినీకోర్టుల ♦ గూడబోరు
కలిమియుపరువంబు ♦ గల్గియు కామాది
షడ్రిపువర్గంబు ♦ జూడబోరు

తే॥ గీ॥ కలలనైననుకల్లల ♦ బలుకబోరు
పరులకుపకారములుసేసు ♦ రరులకైన
వారిసద్వర్తనంబులె ♦ వార్షికైన
మారదర్శనమౌను భూ ♦ మండలమున 15

సీ॥ ప్రజలక్షేమముగోరి ♦ బహుస్వల్పవడ్డీతో
పరపతులొసగెడి ♦ పావనులును
తప్పుమార్గము లేక ♦ అప్పుపత్రింబుల
తీర్మానమొనరించు ♦ ధర్మమతులు
పంటకాపులపట్ల ♦ భాగుపడగనెంచి
ఋణవిముక్తికోఁ అకె ♦ నిష్ఠులెపుడు
వ్యవహారములయందు ♦ న్యాయమూర్తులవలె
రక్షకులనుగాంచి ♦ గారవమున
తే॥ గీ॥ నిందమనాదాయఫలితమిా ♦ రందుకొనగ
నొక్కభాగంబెమాకిది ♦ నొనరమిారె
రెండువంతులనుభవిం ♦ చండి పదిల
మనిపలుకు భక్త వేంకట ♦ నరహరియును
గుగవయాఖ్యునినాజ్ఞంది ♦ గురుగాను 16

సీ॥ యిట్టికార్యంబుల ♦ కిష్టులెసమకూర్చి
జనసౌఖ్యదృష్టితో ♦ ఘనసుమతియు
బావమరందియన్ ♦ భావంబువీక్షించ
కృష్ణవిజయునిస ♦ త్కృపతొసమము
చింతల వెూరందు ♦ శ్రేష్ఠమాకాచర్ల
గోత్రంబునన్ సత్ప ♦ వితమలర
గుణమెదొడ్డదనుస ♦ ద్గుణులు దొడ్డావారి
వంశాబ్ధిచంద్రుల ♦ వన్నెగాంచ
తే॥ గీ॥ నరయ శేషయాఖ్యులుసర్వ ♦ మాంబ కెలమి
పుత్రరత్నంబుగానొప్పి ♦ పుణ్యమూర్తి
సరసగుణధామశుభకర ♦ చరితులైన
బాపనార్యులీసత్కార్య ♦ భక్తులగుచు
[illegible]మండెరి మంగెన ♦ వారికెలను 17

సీ॥ బందుగుల్ పేదలు ♦ భాగ్యవంతులటంచు
భేదంబు లేదుమ ♦ ర్యాదసమము
అభ్యాగతుడుగృహ ♦ యజమానియనియెడు
భేదంబు లేదుమ ♦ ర్యాదసమము
సేవకవర్గమా ♦ శ్రితసమూహంబను
భేదంబు లేదుమ ♦ ర్యాదసమము
పరువడిసన్నుతుల్ ♦ పన్నిన లేదన్న
భేదంబు లేదుమ ♦ ర్యాదసమము
తే॥ గీ॥ మంచిగౌనములపొందిబలై ♦ మించి యుందు
రహహాయగచేతియుశిరిక ♦ కద్దమేల
కలదుశ్రీవేణుగోపాలు ♦ కరుణవారి
కెంతయునుపుణ్యంబ ♦ దెంతగలదొ 18
సీ॥ దుర్జనదూరులు ♦ నూర్జితసుజనులు
కర్జంబులకుపోని ♦ ఘనసుమతుల
సుస్థిరమంగెన ♦ సోదరులునునైక
మత్యాదిసమరస ♦ నిత్యులైన
పావనచరితులు ♦ భక్తపోషకులును
కళ్యాణశుభగుణ ♦ గౌరవులుస
రాజసతామస ♦ రాగవివర్జితుల్
సత్వగుణాధిక ♦ శాంతపరులు
॥ గీ॥ రమ్యలక్ష్మీకటాక్షార్హ ♦ రమణులౌచు
సకలవిద్యలనేర్చిన ♦ సాత్వనుభవులు
తల్లిదండ్రులయెడభక్తి ♦ దనరువారు
మిగులదొబుట్టువారిప్రేమ ♦ మించువారు
జగతిమంగెనవారలె ♦ సత్పురుషులు 19

సీ॥ స్థిగతరసువిచార ॥ చిత్తరంజనభక్త
సత్సాంగకూటాగ్రి ♦ సమరసులును
నిస్సంగచిత్తాగ్రి ॥ నిర్మోహాకరమూర్ధ
తత్వబోధామృత ♦ ధార్మికులును
నిగమాంత సుమతియు ♦ నిర్మలకారుణ్య
సుజ్ఞానవేదాంత ♦ సుస్థిరులును
నిష్కామ్యయోగాఖ్య ♦ నిశ్చలసమదర్శ
నాత్మైక్యనిష్ఠాగ్రి ♦ నాత్మనిష్ఠు
తే॥ గీ॥ లైనముత్యాలవర్యులు ♦ నాత్మయోగి
గాననవనానవేళందు ♦ ఘనతిగాని
పామరంజగుమందును ♦ బారవైచి
రామనామామృతానంద ♦ రసముగ్రోలి
స్వర్గపదమందె ధరజనుల్ ♦ సన్నుతింప 23

సీ॥ బాలప్రాయంబందె ॥ భగవంతునిదిజేరె
ధరనుసర్వారాయ ♦ ధర్మవేత్త
పీరికర్థాంగియూ ♦ విమలసుజ్ఞానియు
పరమపతివ్రత ♦ పాపమాంబ
యాతల్లికేగద ♦ యమితోపచారముల్
మాతృదేవతకిము ♦ రీతినొసగు
నెల్లవేళలయందు ♦ నేరోటుజేయక
మర్యాదయుక్తుడై ♦ మసలుచు ను
తే॥ గీ॥ వేంకటనృసింహమూర్తినీ ♦ వేడుకలర
నిట్టులామాతకునుసేవ ♦ నెప్పుడొసగి
పొందుచుండిరి ఘనచిదా ॥ నందపదవి
పూర్వజన్మార్జితానంద ॥ పూజవలన 24

సీ॥ రాజయోగానంద ♦ గమ్యసత్పదమందు
భక్తియోగప్రాప్తి ♦ పావనులను
అతిథిసభ్యాగతి ♦ నాదరించుచుజాల
బంధుమిత్రాదుల ♦ బాగుమీర
మర్యాదలనుసల్పి ♦ మన్ననతోడుత
యిష్టార్థకామ్యము ♦ లిచ్చినపుడు
పలికిబొంకనియట్టి ♦ పరమసత్యాత్ములు
వినయవిధేయులౌ ♦ వేత్తలనగ

తే॥ గీ॥ గనుకసకలైహికాముష్మి ♦ కఫలములగు
నాయురారోగ్యమైశ్వర్య ♦ మష్టభోగ
పదవినొసగిసర్వేశుడు ♦ ముదముగూర్చు
గాకమంగెనవారికి ♦ కరుణతోడ

సీ॥ ఎవ్వరిచిత్తంబు ♦ సిద్ధసద్వర్తన 2?
జనలోకసన్ముఖ ♦ సమ్మతంబో
ఎవ్వరినడుపడి ♦ నెలమిపూర్వాచార
పద్ధతినలరును ♦ బుద్ధులెవరో
యెవ్వరిసద్భక్తి ♦ యీశ్వరసంప్రీతి
కరమగునసుభవ ♦ ఘనతరంబో
యెవ్వరిధీగాంచ ♦ నెంతోనిరోహమై
దైవపారాయణ ♦ దర్పితంబో

తే॥ గీ॥ అట్టిమంగెనవారిల ♦ నమలయశులు
ఘనయదార్థవాదులునుస ♦ ద్వినయపరులు
సరసగుణుండుశ్రీయుత ♦ సత్యకీర్తి

సీ. సిరిసింహదలచేత • సరగంగనాశపా
రంపర్యభాగ్యసం • ప్రాప్తినరి
అరసిచూడగనిట్లు • లైదుగురుసుపుత్ర
లఖిలసంత్సంపద • లందుచుండి
పుత్రపౌత్రకళత్ర • మిత్రసోదరబంధు
వులతోడ తులదూగి • వెలయుచుండి
సకలసౌభాగ్యస • త్సంపదలనుగాంచి
నగ్రసంస్థానంబు • నందుచుండె
తే. గీ. సత్యశాంతాదిధర్మాత్ము • సరసులైన
పూర్వకోటీశ్వరులునాచు • భోగభాగ్య
పదవులందుచు పొచ్చగు • భక్తితోడ
వెలయుచుండిరిమంగెన • వారుయిలను. 24

సీ. పరమసుదర్శని • పత్రికభక్తియు
దేశసేవనుదెల్పు • దివ్యముగను
పరమసుదర్శని • పత్రికమరియును
తవిషయమెరిగించు • తథ్యముగను
పరమసుదర్శని • పత్రికారాజంబు
లోకవార్తలుజెప్పు • శ్రీకరముగ
పరమసుదర్శని • పత్రికరాజకీ
యసుబోధచేయునీ • వసుధకెల్ల
తే. గీ. నిట్టిసద్బోధపత్రిక • నిదియెగాన
శాశ్వతానందపోషక • సమరసులగు
పరగమంగెనసద్వంశ • పావనులకు
కృష్ణదేవుండునొసగును • శ్రేష్టపదవి. 25

సీ॥ ఒకవేళ తమయందె ♦ నుల్లాసచిత్తులై
నరుల నడతలుగాంచి ♦ నవ్వుగల్గి
నొకవేళభక్తిగా ♦ నుత్తమసద్గోష్ఠి
జరుపుచు సంతోష ♦ పరులునౌచు
నొకవేళలోగాంచ ♦ నున్నతదానముల్
సల్పుచుందురు చిత్త ♦ శాంతులగు
నొకవేళహెచ్చగు ♦ నోర్పుతోఁగూడియు
పంటభూములపట్ల ♦ పరగజనుచు

తే॥ గీ॥ గురవయాఖ్యుండు వేంకట ♦ నరహరియును
సర్వమీశ్వరునివిలాస ♦ సాక్షినిదియు
గాంచుమనిపల్కు నొకవేళ ♦ గారవముగ
తనదు సహచరులిదియంత ♦ తథ్యమనుచు
మోదమందుచునుందురు ♦ సాదరముగ.

సీ॥ సత్యంబువీక్షించ ♦ సత్యహరిశ్చంద్రు
సరితూఁగగల్గిన ♦ సత్యపరులు
ధర్మంబుపరికించ ♦ ధర్మరాజాదుల
తగబోలుచున్నట్టి ♦ ధార్మికులును
భక్తిమార్గముగాంచ ♦ ప్రహ్లాదముఖ్యుల
సగిదిగానొప్పు స ♦ ద్భక్తగుణుల
దానగుణముగాంచ ♦ దానకర్ణునిరీతి
తగుదానములనిచ్చు ♦ దాతలనగ

తే॥ గీ॥ శాంతశమదమసద్గుణ ♦ సమరసమున
భక్తుడాంజనేయునిసాటి ♦ రక్తిగలుగ
ధరనహింసయే పరమ స ♦ ద్ధర్మమనెడి

శ్రీ మంగెనవారి సద్వంశావళి.

సీ॥ లక్ష్మీకరుండగు । లకవర శ్రీ వేణు
గోపాలకృష్ణుని ♦ కోర్కెదీర
దర్శనంబునుచేసి ♦ ధన్యుండనయ్యెద
ననితలంచియు దారి । నరుగుచుండ
మహనీయమూర్తియౌ ♦ మంగెన వేంకట
నరహరి సందర్శ । నములభించె
వారి కంతటమ్రొక్కి ♦ వారియాశీర్వాద
ఫలమంది యంతగో । పాలకృష్ణ


తే॥ గీ॥ సన్నిధికినేగి భక్తి సా ♦ ష్టాంగమెరగి
స్వామిసందర్శనముచేసి ♦ సంతసించి
చిత్తమలరంగ స్తోత్రముల్ ♦ చేయ పద్య
శతకమాస్వామికర్పింప । మతియుగలిగె.

సీ॥ సకలజనులుమీదు । సద్గుణములగాంచి
వినయవిధేయతా । వేద్యులగుచు
పరసవేదియుసోకి । పరగంగలోహంబు
బంగారమగునట్టి । పగిదిమరియు
శ్రీగంధవృక్షంబు । చెలువునమీదగు
సాంగత్యవాసన ♦ సమముయనుచు
తరలిసన్నిధిమీదు ♦ ధర్మదర్శనముకు
దివ్యసుదినమిదె । సవ్యమలర

తే॥ గీ॥ భగవదాజ్ఞతోపలికితీ ♦ పరమకృతియు
నేనియడలను నా వశ ♦ మానెపలుక
నిట్టికృతిమీకిడితి హరి ♦ కిష్టముగను
సరస మంగెనవంశాబ్ధి ♦ చంద్రులార.

సీ॥ ధర్మక్రియాదాన । ధౌరేయతన్ మీకు
బూర్ణాయురున్నతుల్ । బొలుచుగాక
పరమేశ్వరానంద । పారవశ్యంబున
వినియోగపడుభాగ్య । మెనయుగాక
సజ్జనాభ్యుదయవాం । ఛావృద్ధి మీకెల్ల
వృద్ధులునరచేత । నెసగుగాక
దానైకదీక్షావి । ధానంబునన్ మీకు
నిత్యకళ్యాణముల్ । నెగడుగాక
తే॥ గీ॥ వేంకటేశ్వరు నీడునిత్య । వేడుకలను
భువిని నాచంద్రతారార్క । ముందుదనుక
పొందెదరుగాక చిన్నయా । నందులగుచు
సగసమంగెనవంశాబ్ధి । చంద్రులార.
సీ॥ శ్రీయుశారదగారి । చెలువుగామిమ్ము జేరి 3
శుభములనిడిబ్రోచు । చుండుగాత
అంజనీసుతుడుమీ । కమితబలంబిడి
కరుణతో సతతంబు । గాచుగాత
విష్ణుమూర్తియుమీదు । వెన్నంటిదయతోడ
అఖిలసౌఖ్యములిచ్చి । యరయుగాత
గోపాలకృష్ణుండు । ప్రాపగుచును మీకు
గోసమృద్ధిని పెంచ్చ । గూర్చుగాత
తే॥ గీ॥ యాయురారోగ్య భాగ్యభో । గ్యాభిరామ
కీర్తిభామమిముం గూడి । కేరుగాత
మరుధీరత్వమునుగల్గి । మెలగుడయ్య
సరసమంగెనవంశాబ్ధి । చందురులార. 3:

సత్యంవద। అహింసా పరమోధర్మః! ధర్మం చర॥





శ్రీకృష్ణ పరమాత్మాయనమః

తూర్పుగోదావరీ మండలాంతర్గత, రాజోలు తాలూకా

లక్కవర శ్రీవేణుగోపాలస్వామివారి దేవాలయ

వ ర్ణ న ప ద్య ర త్నా వ ళి.

 హరిః  ఓమ్ 

సీ॥ శ్రీరమ్యమైయొప్పు ♦ శ్రీవేణుగోపాల
దేవాలయము గాంచ ♦ దీరు కోర్కె
సుందరతరమగు ♦ చుట్టుప్రాకారంబు
ధ్వజపీఠమును శుభ ♦ దాయకములు
కళలనుప్పొంగు శ్రీ ♦ గర్భగృహంబందు
చిత్రపంక్తియు నొప్పు ♦ చిత్రముగను
ముందుభాగంబున ♦ ముఖమంటపమె గాక
మఱియును కళ్యాణ ♦ మంటపంబు

తే॥ గీ॥ చూపరులకతిరమ్యమౌ ♦ గోపురమును
సదమలంబగు జయఘంట ♦ శబ్దములును
చిత్తరంజన మొనరించు ♦ శిఖరములను
పూజలొనరింప బెంచిన ♦ పుష్పలతల
గాంచగను నేత్రపర్వమై ♦ గ్రాలుచుండు

సీ॥ ధాటిగా నొప్పుచు ♦ ద్వారబంధంబులు
ఘంటలతలుపులు ♦ గల్గియుండి

వరుసగానాట్యమౌ ♦ వాహనచయములు
వెలలేనియుత్సవ ♦ విగ్రహములు
విశదకాంతులనొప్పు ♦ వెల్లగొడుగులును
వెండివింజామరాల్ ♦ వేడ్కనొప్ప
మంజులతరమగు ♦ మకరతోరణములు
కాంతులవిశదమై ♦ గ్రమ్ముకొనగ

తే॥ గీ॥ సకలసౌభాగ్యశృంగార ♦ సంయుతంబు
మూలవిగ్రహపీఠాన ♦ ముద్దులొలుక
రుక్మిణీసత్యలకుమధ్య ♦ రూఢినొప్పి
వేణుగోపాలకృష్ణుండు ♦ వెలయుచుండు.

సీ॥ ఈదేవళంబున ♦ కిరుకెలంకులయందు
తేజరిల్లును రెండు ♦ దేవళములు
ఒకవైపు శ్రీలక్ష్మి ♦ యొకవైపు జానకీ
రామలక్ష్మణులుండు ♦ ధామములును
మధ్యభాగంబందు ♦ మహిమసత్కాంతితో
వేణుగోపాలుండు ♦ వెలయుచుండు
ద్వారంబులందున ♦ ద్వారపాలకులుండు
తగశంఖచక్రముల్ ♦ దాల్చియుండి

తే॥ గీ॥ మరియుస్వామికి పొడ్గిశ ♦ పరమభక్తి
నైనతేయుండిడు వినయ । వందనములు

లక్కవరం శ్రీవేణుగోపాల దేవాలయవర్ణన

సంగదీపంబు జనులకా ♦ నందమలరు
నమరు లెల్లను నుల్లాస ♦ మలరిపొగడ.

సీ॥ కృష్ణాష్టమిందు ను ♦ త్కృష్టముగజరుగ
పురవాసులెల్ల స ♦ త్పూజలంది
ధూపదీపాదులు ♦ ప్రాపగు భక్తితో
సల్పుచుందురు స్వామి ♦ సన్నిదందు
భోగపర్వంబున ♦ భోగమన్నదై శ్రీ
గోదాపరిణయంబు ♦ గూడజరుగ
ఏకాంతసేవలు ♦ నిందు ధనుర్మాస
ఉత్సవములుజర్గు ♦ నుత్తమముగ

తే॥ గీ॥ పరమసంక్రాంతియందున ♦ ద్భక్తితోడ
ధర్మకర్త వంశంబునన్ ♦ తరుణులెల్ల
కోవెలకునేగి వర్చనల్ ♦ గుర్తుగాను
జరిపి తీర్థప్రసాదముల్ ♦ చాలగొనుదు
రహహా వేణుగోపాల దే ♦ వాలయమున.

సీ॥ నిత్యభోగంబులు ♦ నిత్యార్చనలు తీర్థ
సత్ప్రసాదంబులు ♦ జరుగులెస్స
ఆనందకరముగ ♦ నష్టోత్తర సహస్ర
నామావళీపూజ ♦ నీమమొప్ప
నీశ్వరార్పణముగ ♦ నేవేళజరుగును
స్థిరమైనవసతులు ♦ సేవకులకు

వైశాఖశుద్ధాన । వరలునేకాదశి
స్వామికళ్యాణంబు ♦ జరుగుచుండ

తే। గీ। పరమపదమగు వైకుంఠ । పట్టణంబు
పోల్కి శ్రీవేణుగోపాలు । పూజసల్పు
పరమకైంకర్య సద్భక్త । పావనులగు
ధర్మకర్తల సుగుణముల్ । తగలిఖంతు.

—o—

సత్య. ప్రేమ. కర

శ్రీవేణుగోపాలకృష్ణ పరబ్రహ్మణేనమః
లక్కవరం శ్రీవేణుగోపాల దేవాలయవర్ణన
ఆత్మార్థ పద్య రత్నావళి.

శ్లో। దేహో దేవాలయః ప్రోక్తో జీవోదేవః సనా
తేదజ్ఞాన నిర్మాల్యం సోహం । భావేనపూ

బాహ్యార్థమునకు	ఆత్మార్థమునకు
1. దేహము	1 దేవాలయమనియు
2. యీ దేహములో అంతర్యామిస్వరూప సనాతనంబగు జీవుడే	2 యీ దేవాలయమున బడు దేవుడనియు
3. నిత్యభోగ కైంకర్యాది సగుణార్చనయే	3 అజపధ్యానంబ సోహం భావరహా తత్వజ్ఞానులు వచింత

—ఓం తత్సత్



లక్కవర శ్రీవేణుగోపాల దేవాలయవర్ణన.

వైశాఖశుద్ధాన । వరలునేకాదశి
స్వామికళ్యాణంబు ♦ జరుగుచుండు

సీ॥ పరమపదమగు వైకుంఠ । పట్టణంబు
పోల్కె శ్రీవేణుగోపాలు । పూజసల్పు
పరమకైంకర్య సద్భక్త । పావనులగు
ధర్మకర్తల సుగుణముల్ । తగలిఖంతు. 5

—o—

సత్య. ప్రేమ్. కర్తవ్య.

శ్రీవేణుగోపాలకృష్ణ పరబ్రహ్మణేనమః
లక్కవర శ్రీవేణుగోపాల దేవాలయవర్ణనకు
ఆత్మార్థ పద్య రత్నావళి.

శ్లో॥ దేహో దేవాలయః ప్రోక్తో జీవోదేవః సనాతనః । త్యజేదజ్ఞాన నిర్మాల్యం సోऽహం । భావేనపూజయేత్॥

బాహ్యార్థమునకు	ఆత్మార్థమునకు
1. దేహమే	1 దేవాలయమనియు
2. యీదేహములో అంతర్యామిస్వరూప సనాతనంబగు జీవుడే	2 యీదేవాలయమున పూజింపబడు దేవుడనియు
3. నిత్యభోగ కైంకర్యాది సగుణార్చనయే	3 అజపధ్యానంబగు హంసోऽహం భావరహస్యార్థంబనియు తత్వజ్ఞానులు వచింతురు,



లక్ష్మణ శ్రీ వేణుగోపాలస్వామివారి కల్యాణోత్సవ విగ్రహారాధన ఛాయాపటము.

సీ॥ ఆత్మార్థమివరింతు ♦ నానందకరమగు
దేవాలయంబె నీ ♦ దేహమనుచు
నిట్టి దేహంబందు ♦ నెలమి సనాతన
జీవుడేగుడియందు ♦ దేవుడనుచు
సోహంబు మేతను ♦ సుస్థిరనజపంబు
పూర్ణమహాదేవుని ♦ పూజయనుచు
నిది అంతరార్థంబు ♦ నిదియె వేదాంతంబు
నిభావమెరిగిన ♦ నిత్యపదవి

తే॥ గీ॥ యనుచువచియించుతురీ ధర ♦ నాత్మవిదులు
తేటతెల్లంబుగావీరె ♦ తెలియబడుచు
పామరులకిదె పర్వత ♦ భారమగుచు
గానబడుచుండు కృష్ణ నీ ♦ జ్ఞానమహిమ. 1

సీ॥ చిన్మయానందుడా ♦ శ్రీవేణుగోపాల
కోవెలన్ తనువందు ♦ గుర్తుగనుము
గర్భగృహంబను ♦ ఘనతరమా బ్రహ్మ
రంధ్రంబునందు శ్రీ ♦ లక్షణంబు
ప్రాకారమునుగాంచ ♦ ప్రకృతిజన్యమహా
నావర్ణశక్తియా ♦ నందమలర
ఘనతమూలాధార ♦ కమలంబె ధ్వజపీఠ
మును షడ్గుణములె వా ♦ హనములనుచు

తే॥గీ॥ చిత్రదీపంబులే ఘన ♦ చిత్కళలుగ
చిత్రపంక్తియు పరమ ప ♦ విత్రమైన
తత్వములకధిష్ఠానాది ♦ దైవతములు
ప్రాగ్దిశను ముఖమండపం ♦ బనెడి అష్ట
దళకమల మొప్పె నీక్షేత్ర ♦ తనువునందు. 2

సీ॥ మరియును భూమిమధ్య ♦ మంబను మంటప
మున శ్రీపగబ్రహ్మ ♦ మనెడి వేణు
గోపాలకృష్ణున ♦ కును మోక్షకాంతను
రుక్మిణీసతికిని ♦ రూఢిగాను
నైక్యసంధానమన్ ♦ యానందనిలయంబె
మహిమ శ్రీకళ్యాణ ♦ మంటపంబు
ముక్తికాంతవిలాస ♦ రక్తియానిదియని
యార్యులు సెలవిచ్చు ♦ నతులనీతి

తే॥గీ॥ ఏకదృష్టితో గాంచు సు ♦ శ్రీకరులకు
బ్రహ్మరంధ్రంబున సహస్ర ♦ పద్మమునకు
ప్రాపునగు బ్రహ్మదండియే ♦ గోపురమగు
నిదియె శిఖరంబుగనొప్పె ♦ పదిలమలర. 3

సీ॥ హృదయపద్మంబున ♦ పదిలమౌ నోంకార
శబ్దంబెజయఘంట ♦ శబ్దములును
సోహంమమేతను ♦ సుస్థిరపూజకు
పొలుపొందసుగుణము ♦ లుపుష్పములుగ

దివ్య దృష్టితోఁగాంచు ♦ దేవాంశులకునిది
ఘనతబ్రహ్మానంద ♦ కరముగాగ
పొలుపొంద నవరంధ్ర ♦ ములు తనువందున
ధాటియా ద్వారబం. ♦ ధంబులనగ

తే॥ గీ॥ దశవిధంబులనాదముల్ ♦ యశముగాను
ఘనతయా ఘంటలతెలుపు ♦ లనగమరియు
ఘనినిడాపింగళ సుషుమ్న ♦ లనెడుపరమ
నుత్సవానందవిగ్రహ ♦ లుత్తమముగ
దేవామనుగుడియుందు దే ♦ దీప్యమహహ. 4

సీ॥ క్షీరసాగరమందు ♦ శేషపాన్పునవిష్ణు
శయనించినప్పుడా ♦ సర్పరాజు
తనయొక్కపడగలు ♦ ధాటిగావిప్పిన
సమతగాకుండలి ♦ శక్తియనెడు
వెల్లగొడుగులిందు ♦ వెండవింజామరా
ల్వెశాంతి చిత్తంబు ♦ విధమునిదియె
బ్రహ్మవిద్యయునొప్పు ♦ పావనకరమగు
మకరతోరణమయ్యె ♦ నికరముగను

తే॥ గీ॥ సకలసౌభాగ్యశృంగార ♦ సంయుతంబె
చిన్మయానంద సంపూర్ణ ♦ శ్రీకరంబు
ఘనతయా హృదయకమల ♦ మనగమూల
విగ్రహామలరుపీఠంబె ♦ వేడుకలర. 5

సీ॥ ఇట్టిపీఠంబున ♦ కుపరిభాగంబందు
ఘననిడాపింగళా ♦ లనెడి రుక్మి
ణీ సత్యలకుమధ్య ♦ నిర్మలానంద సు
షుమ్నయే శ్రీకృష్ణ ♦ సుందరుండు
దేహత్రియంబులే ♦ దేవళాలనునట్లు
నీమూడుదేవళా ♦ లిందునమరె
సూక్ష్మశరీరంబె ♦ సుస్థిరమౌ రమా
దేవాళయంబన్యో ♦ దివ్యముగను

తే॥ గీ॥ కారణశరీరమననిందు ♦ ఘనతగాను
రామలక్ష్మణులుందు స ♦ ద్ధామమనగ
మధ్యభాగంబునను చాల ♦ మహిమయగుచు
పరగస్థూలంబె వేణుగో ♦ పాలగుడియు. 6

సీ॥ తలపసత్యంవద ♦ ధర్మంచరయనెడి
ద్వారపాలకులుందు ♦ ద్వారములును
శ్రీరామనామాక్ష ♦ రములె వీరిఘన హ
స్తంబులందున శంఖ ♦ చక్రములుగ
చిన్మయాకారుడౌ ♦ శ్రీవేణుగోపాల
పరమాత్మపై దృష్టి ♦ పావనముగ
వైరాగ్యమనెడి శ్రీ ♦ వైనతేయుండిదు
వినయవందనములు ♦ వేడుకలర

తే॥ గీ॥ ఖ్యాతిమైనట్టి శ్రీపగం ♦ జ్యోతియనెడి
నందదీపంబు జనుల కా ♦ నందమలర
నిట్టియానందమనుభవ ♦ నిత్యపరులె
సుమహితంబగు బ్రహ్మైక్య ♦ నమరులహహ. 7

సీ॥ నిశ్చలానందంబె ♦ నిత్యభోగంబులు
నెలమనినజపంబె ♦ నిత్యపూజ
పూజాదిపాత్రలె ♦ పొలుపొందనింద్రియం
బులు గంగయమునల ♦ పూర్ణజలము
తీర్థంబుయనగను ♦ దివ్యప్రసాదంబె
ఘనతబ్రహ్మానంద ♦ మనగనొప్పె
బ్రహ్మరంధ్రంబందు ♦ పరమసహస్రార
చక్రాధిపతియగు ♦ సద్గురువురు

తే॥ గీ॥ అర్పితంబగునీవెయ్యి ♦ హంసలిందు
యలసహస్రనామావళీ ♦ నర్చనగ
నెలమిషష్టామ్యకర్మంబె ♦ నీశ్వరార్ప
ణముగ సేవకులను నింద్రి ♦ యములెనిందు
భగవదాజ్ఞానుసరణిగా ♦ పనులుచేయ. 8

సీ॥ ఈశ్వరీలాసంబు ♦ నేకాదశేంద్రియం
బునజ్ఞానదృష్టితో ♦ పూర్ణపదవి
గాంచుజ్ఞానులకును ♦ ఘనముక్తికాంతైక్య
కళ్యాణవైభవ ♦ కరణిదోచు
నిదినొప్పె ఖ్యాన ♦ నేకాదశీపరి
ణయమునస్వామికి ♦ నయముగాను

మోక్షంబుచేరంగ ♦ దీక్షయేనిదియన
పరమాత్ముడనెడి గో ♦ పాలకృష్ణ

తే॥ గీ॥ పూజలేవేళజరిపెడి ♦ ముక్తిపరులు
ధర్మసత్యవ్రతులనెడి ♦ ధర్మకర్త
లనగనొప్పెనీదేవాల ♦ య మనుతనువు
నందుతత్వానుగుణచిదా ♦ నందపదవి
పొందుచుండిరివీరె సం ♦ పూర్ణముగను.

సమాప్తము.

సత్యంవద. అహింసా పరమోధర్మః ధర్మంచర,

—♦ ఆత్మపూజానంద సీసమాలిక ♦—

ఆత్మపూజకువేగ ♦ అంతరిపుష్పంబులు
భక్తులందరుగాని ♦ రక్తిగాను
మానసంబనెడి నీ ♦ మణులపళ్ళెరమున
అహామనుకర్పూర ♦ హారతిగాని
జ్యోతియన్ సమదృష్టి ♦ ఖ్యాతిగానిల్పుచు
సత్వగుణమనుద ♦ క్షిణయుగాగ
అజపగాయత్రిను ♦ నక్షతలందియు
లక్ష్యత్రియములే ఫ ♦ లములుగగాని

ఘనసంగమనెడి శ్రీ గంధంబుగాఁగొని
మననంబుయనుచుండు ♦ మంచిజలము
కామగుణంబుల ♦ గాల్చెడిధూపంబె
వేదసారంబైన ♦ వేద్యముగను
తులసిమాలికలైన ♦ త్పుత్తమనుగుణంబు
లన సాధనచతుష్ట ♦ మనెడినామ
తీర్థంబుధరియించి ♦ దివ్యమౌసాత్విక
గుణమనువస్త్రధా ♦ రణముగాఁగ
దశనాదములును స ♦ దృశమగుశృతిగల
తాళమృదంగముల్ ♦ ధాటిగాను
ఘనబ్రహ్మవిద్యయన్ ♦ వినయంబుతోడను
హంసోహమను పర ♦ మాత్మజపమె
లక్ష్మీకరంబగు ♦ రమ్యమౌశ్రీరామ
తారకమంత్రంబు ♦ తరచుటయును
నిరువదినొకవేలు ♦ నేర్పడనార్వంద
హంసలునర్పణక్ ♦ నడుగులిడుచు
పావనకరమగు ♦ బ్రహ్మసూత్రమనెడి
రాజమార్గానంద ♦ తేజులగుచు
మోక్షమన్లకవర ♦ పురముగాంచ
జ్ఞాననేత్రసిధాన ♦ మహానమునకె
దేహంబునణడి సీ ♦ దేవాలయంబున
పరమాత్ముడనెడు గో ♦ పాలమూర్తి
మూడుమూర్తులకును ♦ మూలమౌనాదివి
రాట్స్వరూపంబె శ్రీ ♦ రమ్యమైన
అమ్మవారనగల్గి ♦ నాధారచక్రంబె
నందెలుగానొప్పె ♦ నందమలర

సరసస్వాధిష్ఠాన ♦ చక్రంబెనవరత్న
వడ్డాణమననొప్పి ♦ వాసిగాను
మణిపూర్వకంబును ♦ మణులతో మొలనూలు
సరయఅనాహతం ♦ హారములుగ
ఘనతవిశుద్ధ చ ♦ క్రంబెమంగళసూత్ర
మగుచు నాజ్ఞాచక్ర ♦ మనెడిదివ్య
రావిరేకయుఁగ ♦ రమ్యసహస్రార
చక్రంబెశుభకర ♦ చరితమైన
వెయ్యిస్తంభంబుల ♦ వేడుకమంటపం
బయ్యె శోభనకర ♦ మైనపరమ
సుస్థిరంబనెడి సు ♦ షుమ్నానాడియుగాంచ
అంతఃపురంబయ్యె ♦ అమ్మకెపుడు
చిత్కళలే ఘన ♦ చిత్రదీపంబులు
నిట్టిచందములతో ♦ నీశ్వరియగు
మోక్షంబునందుచు ♦ ముక్తికాంతతోఁగూడి
రతిచేయుచందంబె ♦ రమ్యమైన
చిన్మయానందకు ♦ శ్రీకరంబవదగు
తుర్యమనివచింతు ♦ రార్యులెల్ల
తే॥గీ॥ తత్వమసినైక్య సంధాన ♦ ధర్మమిట్టి
యచలమార్గదర్శనమగు ♦ నాత్మపూజ
నెఱిగిభక్తులు లకవర ♦ పురముచేరి
నాత్మపూజనుసల్పి శ్రీ ♦ హరినిగనిరి
ధరను వేంకటరత్నాఖ్య ♦ దాసపోష.

ఓమ్। తత్సత్। శాన్తిః

హరిః ఓమ్

శ్రీకృష్ణ పరబ్రహ్మణేనమః.

లక్కవర శ్రీ వేణుగోపాల శతకము

సీ॥ శ్రీశివపుత్రుని • సేవించిపూజించి
భారతీదేవిని • బ్రస్తుతించి
శ్రీవిష్ణుచరణము • ల్చిత్తంబులోనిల్పి
సద్గురుమూర్తిని • స్తవమొనర్చి
ఇంద్రాద్యమర్త్యుల • నింపుగాగొనియాడి
సకలకవీంద్రుల • సన్నుతించి
వ్యాసవాల్మీకుల • వాసిగాబొగడియు
సుజ్ఞానపరులసం • స్తోత్రమిడియు

తే॥ గీ॥ చెప్పబూనితి పద్యముల్ • చిత్తగింపు
మానసచిత్తాబ్జభృంగశ్రీ • గానలోల
లక్కవరపురపాలహి • రణ్యచేల
వేణుగోపాల రుక్మిణీ • ప్రాణలోల॥

సీ॥ యతిగణ ప్రాసంబు । లరసిచూడగ లేదు
కావ్యంబు లేమియు । గాంచ లేదు
అమరనిఘంటువు । నసలె చూడగ లేదు
వ్యాకర్ణ శాస్త్రంబు । నరయ లేదు
వేదశ్రుతులయందు । వేడుక యేలేదు
సత్కవులకు సేవ । సలుప లేదు
అష్టాదశ పురాణ । దృష్టి యేమియు లేదు
షట్శాస్త్రములయొక్క । సార మెరు

తే॥ గీ॥ మీదయాదృష్టి నాయందు । మిగుల గలుగ
శతక రాజంబు లిఖయింతు । శ్రద్ధతోడ
లక్ష్మ వర॥ 2

సీ॥ నందకుమారక । నవనీత చోరుండ
వసుదేవనందన । వాసుదేవ
రాధామనోహర । మాధవ గోవింద
గోపికా లోలాత్మ । గోపబాల
శ్రీకృష్ణ కేశవ । చిన్మయానందాత్మ
వాణీశజనకని । ర్వాణదాత
కాళీయమర్దన । కంససంహారక
పార్థసారధి దేవ । పరమపురుష

తే॥ గీ॥ భక్తవత్సల పద్మాక్ష । భవవిదూర
ద్వారకా వాసదేవతా । సార్వభౌమ
లక్ష్మ వర॥ 3

సీ॥ పాహికృష్ణప్రభో। పాహిరామప్రభో
పాహిఓంకారాత్మ। పాహిపాహి
పాహివిష్ణుప్రభో। పాహిజిష్ణుప్రభో
పాహిరుక్మిణీనాథ। పాహిపాహి
పాహి శౌరిప్రభో। పాహిశార్ఙ్గప్రభో
పాహిసత్యాప్రియ। పాహిపాహి
పాహిమారిప్రభో। పాహిభక్తప్రభో
పాహిరాధాలోల। పాహిపాహి

తే॥ గీ॥ పాహికమలజముఖనుత। పాహిపాహి
పాహియదుకులదీపక। పాహిపాహి
లక్ష్మీవర॥ 4

సీ॥ రాధామనోహర। మాధవపరమాత్మ
పరమపదనివాస। శరణుశరణు
పార్థసారథిదేవ। భక్తసంరక్షకా
మురళీధరాశౌరి। శరణుశరణు
నారాయణాభక్త। పారిజాతద్రుమా
సర్వేశశ్రీకృష్ణ। శరణుశరణు
మందరోద్ధారగో। విందహరేకృష్ణ
పరమార్థగోవింద। శరణుశరణు

తే॥ గీ॥ శరణునీకిదెనిక్కంబు। సారసాక్ష
భక్తహృత్పద్మ సంవాస। ధర్మవాస
లక్ష్మీవర॥ 5

సీ॥ శ్రీపరంధామురా ♦ జీవాప్తశశినేత్రి
వైకుంఠవాసనా ♦ వందనంబు
శ్రీమానినీహృత్కు ♦ శేశయసంచార
వసుదేవతనయనా ♦ వందనంబు
సద్గుణ్యసంపన్న ♦ సంరక్షితామర్త్య
నందకుమారనా ♦ వందనంబు
కందర్పలావణ్య ♦ కమనీయసౌందర్య
బృందావనావాస ♦ వందనంబు

తే॥ గీ॥ అందమౌనీదు చరణార ♦ విందములకు
విందుసల్పెదపదికోట్ల ♦ వందనముల
లక్ష్మీవర॥ 6

సీ. జయజయగోపాల ♦ జయజగత్పరిపాల
సర్వేశ్వరానీకు ♦ జయము జయము
జయజయగోవింద ♦ జగదేక పరమాత్మ
భయవిదూరాకృష్ణ ♦ జయముజయము
జయజయ కేశవ ♦ జగధీశ్వరానంద
సకలలోకాధార ♦ జయముజయము
జయజయ మాధవా ♦ జగదేకసుందర
సత్యరూపాదేవ ♦ జయముజయము

తే॥ గీ॥ కృష్ణవిజయము నీభూరి ♦ కృపనుజూపు
మానిచిత్తాబ్జభృంగ ♦ భక్తానుషంగ
లక్ష్మీవర...............

సీ॥ శ్రీకృష్ణ పరమాత్మ ♦ చిత్ప్రకాశానంద
ద్వారకానిలయ జో ♦ హారునీకు
రాధామనోల్లాస ♦ లక్ష్మీశగోవింద
శౌరిశ్రీకృష్ణ జో ♦ హారునీకు
సత్యవ్రతాచార ♦ సాధువ్రజోద్ధార
అమరసంస్తుత్య జో ♦ హారునీకు
వేదాంతసంచార ♦ విశ్వంభరాధార
అర్జునమిత్ర జో ♦ హారునీకు
తే॥ గీ॥ నాదుజోహారులెల్లను ♦ సాదరమున
నీవెగైకొని నన్నేలు ♦ నీలవర్ణ
లక్కవర...... 8

సీ॥ నవరసపరమాన్న ♦ నవసాలిములకన్న
కృష్ణనామామృతం ♦ కితముతీపి
పనసజంబూదాక్ష ♦ ఫలరసంబులకన్న
కృష్ణనామామృతం ♦ కితముతీపి
కదళీసు ఖర్జూర ♦ ఖండ శర్కరలపై
కృష్ణనామామృతం ♦ కితముతీపి
పాలుమీగడ తేనె ♦ పానకంబులకన్న
కృష్ణనామామృతం ♦ కితముతీపి
తే॥ గీ॥ ఘనతప్రహ్లాద ముఖరులు ♦ గాంచినట్టి
కృష్ణనామామృతము ముక్తి ♦ కేవలముగ
లక్కవర...... 9

సీ॥ వందనంబులు భక్త ♦ మందార ముచుకుంద
వరదనీకివె బహు ♦ వందనముల
వందనంబులు సర్వ ♦ బృందారకాధ్యక్ష
వందనంబులు కరి ♦ వరదనీకు
వందనం బిందిరా ♦ సుందరీహృత్పద్మ
మందిరా కేశవ ♦ వందనములు
నందనందననీకు ♦ వందనంబులు మౌని
సందోహవందితా ♦ వందనములు

తే॥ గీ॥ వందనార్హుదములు జగ ♦ ద్వంద్యనీకు
మందరాద్రి ధరాకోటి ♦ వందనములు
లక్కవర..........

సీ॥ పుండరీకవరద ♦ పండరీపురనాథ 1
జయజయవిఠ్ఠల ♦ జగధీశ
మదనమోహనకృష్ణ ♦ మాధవమాం పాహి
బృందావనవిహార ♦ నందతనయ
ముద్దులగాల్చిన ♦ ముద్దుల శ్రీకృష్ణ
మధుసూదనమురారి ♦ మదనజనక
అండజ వాహన ♦ పుండరీకదళాక్ష
పాండవ సంరక్ష ♦ పాహిపాహి

తే॥ గీ॥ శ్యామసుందరదేవతా ♦ చక్రివర్తి
అచ్యుతానంద గోవింద ♦ హరిముకుంద
లక్కవర......... 11

సీ॥ అజముఖబృందార ♦ కాధ్యక్షపరమాత్మ
పన్నగశయనసీ ♦ భజన జేతు
గజరాజ పరిపాల ♦ కామిత సంధాయి
భక్త సంరక్షసీ ♦ భజన జేతు
సుజనావనా భక్త ♦ సులభదయాకర
పాపాద్రివజ్రిసీ ♦ భజన జేతు
కుజనసంహారకా ♦ గోవిందమురహార
భవభయనాశసీ ♦ భజన జేతు
తే॥ గీ॥ భజనభజనంచుని భక్తి ♦ పాటలెపుడు
పాడుచుందురు భక్తులు ♦ పరవశమున
లక్ష్మీవర........ 12

సీ॥ సీనామకీర్తన ♦ నిత్యంబునాల్కతో
పలుక నేర్చినవాడె ♦ పండితుండు
సీరూపసుందర ♦ మేలోజుచక్షుల
జూడ నేర్చినవాడె ♦ శుద్ధయోగి
సీకీర్తనాదుల ♦ విచ్చుటుశీనుల
కంద జేసినవాడె ♦ యఘువిదారి
సీవనమాలికా ♦ సిగ్మలగంధమా
ఘ్రాణించువాడెపో ♦ ఘనతపస్వి
తే॥ గీ॥ ఫాలమురిద్వనిసోకనీ ♦ పాదములకు
మ్రొక్కనుతియించువాడెపో ♦ ముక్తివరుడు
లక్ష్మీవర........ 13

సీ॥ వందనంబులు భక్త ♦ మందార ముచుకుంద
వరదనీకివె బహు ♦ వందనములు
వందనంబులు సర్వ ♦ బృందారకాధ్యక్ష
వందనంబులు కరి ♦ వరదనీకు
వందనం బిందిరా ♦ సుందరీహృత్పద్మ
మందిరా కేశవ ♦ నందనములు
నందనందననీకు ♦ వందనంబులు మౌని
సందోహవందితా ♦ వందనములు

తే॥ గీ॥ వందనార్బుదములు జగ ♦ ద్వంద్యనీకు
మందరాద్రి ధరాకోటి ♦ వందనములు
లక్కావర..........

సీ॥ పుండరీకవరద ♦ పండరీపురనాధ
జయజయవిఠ్ఠల ♦ జగధీశ
మదనమోహనకృష్ణ ♦ మాధవమాం పాహి
బృందావనవిహార ♦ నందతనయ
ముద్దులగారల్చిన ♦ ముద్దుల శ్రీకృష్ణ
మధుసూదనమురారి ♦ మదనజనక
అండజ వాహన ♦ పుండరీకదళాక్ష
పాండవ సంరక్ష ♦ పాహిపాహి

తే॥ గీ॥ శ్యామసుందరదేవతా ♦ చక్రివర్తి
అచ్యుతానంద గోవింద ♦ హరిముకుంద
లక్కావర.......... 1!

సీ॥ అజముఖబృందార । కాధ్యక్షపరమాత్మ
పన్నగశయనసీ । భజన జేతు
గజరాజ పరిపాల । కామిత సంధాయి
భక్తసంరక్షసీ । భజన జేతు
సుజనావనా భక్త । సులభదయాకర
పాపాదివర్జనీ । భజన జేతు
కుజనసంహారకా । గోవిందమురహార
భవభయనాశనీ । భజన జేతు
తే॥ గీ॥ భజనభజనంచుని భక్తి । పాటలెపుడు
పాడుచుందురు భక్తులు । పరవశమున
లక్కవర........ 12

సీ॥ నీనామకీర్తన । నిత్యంబునాల్కతో
పలుకనేర్చినవాడె । పండితుండు
నీరూపసుందర । మేకోజుచక్షుల
జూడనేర్చినవాడె । శుద్ధయోగి
నీకీర్తనాదుల । నిచ్చలుశీనుల
కందజేసినవాడె । యఘవిదారి
నీవనమాలికా । సిగ్మలగంధమా
ఘ్రాణించువాడెపో । ఘనతపస్వి
తే॥గీ॥ ఫాలమూర్ధ్వనిపోకసీ । పాదములకు
మ్రొక్కనుతియించువాడెపో । ముక్తివరుడు
లక్కవర......... 13

సీ॥ పాపజాలములన్ని । పారద్రోలెడిమందు
కృష్ణనామాక్షర । కీర్తనంబు
చావు పుట్టుకలేని । చక్కసిద్ధిమందు
కృష్ణనామాక్షర । కీర్తనంబు
ఆశయన్ పాశంబు । గోసివేసెడిమందు
కృష్ణనామాక్షర । కీర్తనంబు
రాగమోహంబుల । రాలగొట్టెడిమందు
కృష్ణనామాక్షర । కీర్తనంబు

తే॥ గీ॥ అట్టినీదివ్యకీర్తనా । భ్యాసమతిగ
జేసికాపాడుమిా నన్ను । శ్రీఘ్రముగను
లక్కవర......

సీ॥ భవబంధదుఃఖముల్ । పారద్రోఁగనీవె
దీనసంరక్షకా । దిక్కుమాకు
సంగతిృయాదుల । భంగంబు సల్పంగ
దేవదేవేశ్వరా । దిక్కుమాకు
దండధరునిబంట్లు । దరిజేరకుండంగ
దివ్యనామానీవె । దిక్కుమాకు
ప్రారబ్ధకర్మముల్ । భస్మమై పోవఁగ
దేవసంరక్షకా । దిక్కుమాకు

తే॥ గీ॥ నీవుగాకన్న రక్షింప । నెవరుదిక్కు
అన్నిదిక్కులు నీవెమో । నన్నుతాంగ
లక్కవర.........

సీ॥ వనదాభవర్ణుండు ♦ ఘనతరసౌందర్య
లలితసద్భూషణా ॥ లంకృతుండు
నాజానుబాహుండు ♦ వబ్జపత్రాక్షుండు
పర్వేందువదనుండు ॥ భాసురుండు
గంభీరవక్షుండు ॥ ఘనకంబు కంఠుండు
మహనీయ మన్మథ ♦ మన్మథుండు
నెలవంకబొమలును ॥ నేత్రాంజనముసరి
గా సొగసైనీల ॥ కళలనీను
తే॥ గీ॥ లోకమోహనమూర్తి రా ♦ ధాకళత్రు
డనుచు భక్తులు కీరింత ॥ లాడుచుండ్రు
లక్కవర...... 16

సీ॥ సుందరాకారస ॥ న్మందలోద్ధారకా
నీలీలలనుగాంచఁ జాలునెవడు
పుణ్యచారిత్రిలా ♦ వణ్యసురూపస
త్కరుణాసుధానిమ్న ♦ గాకళత్ర
వందనమదె మును ॥ లందరు నిను మ్రొక్కి
ఘనతరపదవిని ♦ గాంచిరహహా
శ్యామసుందరనీదు ♦ కోమలపదములు
హృదయకమలమందు♦ పదిలపఱిచి
తే॥ గీ॥ చేర్చిపూజింతు గోపికా ॥ చిత్తచోర
మదనజనక దురారాతి మదవిభంగ
లక్కవర...... 17

సీ॥ వైకుంఠవాసనీ ♦ వర్ణనల్ వినునాడు
చెవులకు దుమ్మ(?)థల్ ♦ తవులనీక
నారాయణానీదు ♦ నామామృతముగ్రోలు
జిహ్వకుపరకథల్ ♦ చేరనీయక
కమలాక్షనీపాద ♦ కమలముల్ గనునాడు
కనులకుబరకాంత ♦ గనగనీక
గోవిందనీనామ ♦ గుణముల చింతించు
చిత్తమందజ్ఞాన ♦ చింతనిడక
తే॥ గీ॥ నరకకూపంబులోనన్ను ♦ నురుకనీక
పరమపదమిమ్ము త్రైలోక్య ♦ పారిజాత
లక్కవర......... 1

సీ॥ నారాయణానీదు ♦ నామామృతంబెప్డు
నాలుకయందీవె ♦ నాటరాద
దేవజగన్నాథ ♦ దివ్యమౌ నీకీర్తి
చెవులతోవినునట్లు ♦ చేయరావ
జగదంతరాత్మనీ ♦ సత్యస్వరూపంబు
నేత్రంబులందెప్డు ♦ నిలుపరాద
వసుదేవతనయనీ ♦ వరపాదయుగళినా
చిత్తపీఠమునందు ♦ జేర్పరాద
తే॥ గీ॥ పరమపదమబ్బునట్టి నీ ♦ పాదభక్తి
రూఢిపడునట్లునన్నుగా ♦ పాదరాద
లక్కవర......... 1

సీ॥ శ్రీరమాచిత్తేశ ♦ జీమూతసంకాశ
కాలత్రయాతీత ♦ కంజనేత్ర
జగదీశ వేదార్థ ♦ సన్నుతగుణజాల
భువనసంరక్షణ ♦ పూర్ణతేజ
సాధుహృద్వాసశ్రీ ♦ రాధామనోల్లాస
లోకసంతతశుభ ♦ శ్రీకరాత్మ
సింధు గంభీరాత్మ ♦ సేవకమందార
వైకుంఠనిలయ శ్రీ ♦ వాసుదేవ
తే॥ గీ॥ ఇన్నినామంబులనుచు ని ♦ న్నెంచగలరె
సర్వనామంబులును రూప ♦ సరణులీవె
లక్ష్మీవర......... 20

సీ॥ రాధేశగోవింద ♦ దారశ్రీగోపాల
దుష్కరభవభంగ ♦ దురితదూర
పరమపురుష కృష్ణ ♦ పద్మనాభాచ్యుత
శ్రీరమాధీశసు ♦ శ్రీవిలాస
కాళీయమర్ధన ♦ కంసపంహారక
దివ్యసుందరరూప ♦ దేవదేవ
కలివరదాశౌరి ♦ స్మరకోటిమోహన
దివ్యసుందరరూప ♦ దేవదేవ
తే॥ గీ॥ బాలగోపాలసురజాల ♦ భక్తపాల
భవ్యయోగిహృద్వాస దు ♦ ర్భవవినాశ
లక్ష్మీవర......... 21

సీ॥ వైకుంఠవాసనీ ♦ వర్ణనల్ వినునాదు
చెవులకు దుష్కథల్ ♦ తవులనీక
నారాయణానీదు ♦ నామామృతముగ్రోలు
జిహ్వకుపరకథల్ ♦ చేరనియక
కమలాక్షనీపాద ♦ కమలముల్ గనునాదు
కనులకుబరకాంత ♦ గనగనీక
గోవిందనీనామ ♦ గుణముల చింతించు
చిత్తమందజ్ఞాన ♦ చింతనిడక
తే॥ గీ॥ నరకకూపంబులోనన్ను ♦ నురుకనీక
పరమపదమిమ్ము త్రైలోక్య ♦ పారిజాత
లక్ష్మీవర.......... 1

సీ॥ నారాయణానీదు ♦ నామామృతంబెప్డు
నాలుకయందీవె ♦ నాటరాద
దేవజగన్నాథ ♦ దివ్యమౌ నీకీర్తి
చెవులతో వినునట్లు ♦ చేయరాద
జగదంతరాత్మనీ ♦ సత్యస్వరూపంబు
నేత్రంబులందెప్డు ♦ నిలుపరాద
వసుదేవతనయనీ ♦ వరపాదయుగళినా
చిత్తపీఠమునందు ♦ జేర్పరాద
తే॥ గీ॥ పరమపదమబ్బునట్టి నీ ♦ పాదభక్తి
రూఢిపడునట్లునన్నుగా ♦ పాడరాద
లక్ష్మీవర.......... 1

సీ॥ శ్రీరమాచిత్తేశ ♦ జీమూతసంకాశ
కాలత్రయాతీత ♦ కంజనేత్ర
జగదీశ వేదార్థ ♦ సన్నుతగుణజాల
భువనసంరక్షణ ♦ పూర్ణతేజ
సాధుహృద్వాసశ్రీ ♦ రాధామనోల్లాస
లోకసంతతశుభ ♦ శ్రీకరాత్మ
సింధు గంభీరాత్మ ♦ సేవకమందార
వైకుంఠనిలయ శ్రీ ♦ వాసుదేవ
తే॥ గీ॥ ఇన్ని నామంబులనుచు ని ♦ న్నెంచగలరె
సర్వనామంబులును రూప ♦ సరణులీవె
లక్ష్మీవర......... 20

సీ॥ రాధేశగోవింద ♦ రారశ్రీగోపాల
దుష్కరభవభంగ ♦ దురితదూర
పరమపురుష కృష్ణ ♦ పద్మనాభాచ్యుత
శ్రీరమాధీశసు ♦ శ్రీవిలాస
కాళీయమర్ధన ♦ కంసపంహారక
దివ్యసుందరరూప ♦ దేవదేవ
కలివరదాశౌరి ♦ స్మరకోటిమోహన
దివ్యసుందరరూప ♦ దేవదేవ
తే॥ గీ॥ బాలగోపాలసురజాల ♦ భక్తపాల
భవ్యయోగిహృద్వాస దు ♦ ర్భవవినాశ
లక్ష్మీవర.......... 21

సీ॥ లలితకనకచేల ♦ లావణ్యపరిపూర్ణ
జయగోపికానాథ ♦ నదమలాంగ
హరిపరమాత్మద ♦ యాంభోధి కేశవ
సారసభవనుత ♦ చరణకమల
సనకాదిమునివంద్య ♦ సజ్జనపరిపాల
దేవకీనందన ? దేవదేవ
శంకర ముఖనుత ♦ సర్వజ్ఞసర్వేశ
రాజీవనేత్ర సిరిదను దేహ

తే॥ గీ॥ శ్రీరమాధీశ శ్రీకృష్ణ ♦ చిన్మయాత్మ
గోపికాలోల యతిముని ♦ కోటిపాల
లక్కవర.......... 2

సీ॥ భవవినాశాచ్యుత ? పరమ పదనివాస
పద్మనేత్రదేవ ? పరమపురుష
దీనశరణ్యయో ? దేవదేవేశ్వరా
కరిరాడ్వరదభక్త ♦ కల్పభూజ
నందగోపకబాల ? నాథహరేకృష్ణ
కళ్యాణగుణబృంద ? కంబుకంఠ
కౌస్తుభవక్షసం ? క్రందనసుతపక్ష
రాధామనోహర ? సాధువంద్య

తే॥ గీ॥ లోకగురుడవు పరమాత్మ ? లోకనాథ
రమ్యగుణధామ యదుకుల ? రాజచంద్ర
లక్కవర.......... 2

సీ॥ సత్యాపతీలోల ॥ జాంబవతీనాథ
కాళిందిధవుడశ్రీ ॥ కమలనేత్రి
శ్రీలక్షణాసతీ ♦ చిత్తాబ్జసంచార
మిత్రవిందాపతీ ♦ మేదినీశ
భద్రాసతీముఖ ॥ పద్మషట్పదరాజ
రాధికానాథశ్రీ ♦ నాథశౌరి
అఖిలభక్తాధార ♦ యోగమసంచార
ద్వారకావాసశ్రీ ♦ వాసకృష్ణ
తే॥ గీ॥ పదియునార్వేలు స్త్రీలునీ ♦ వక్కయున్న
నస్ఖలిత బ్రహ్మచారివీ ♦ వంద్రుబుధులు
లక్ష్మివర...... 24

సీ॥ అజహారముఖరులా ♦ నిజభక్తులకు నీదు
మాటయేతారక ♦ మంత్రమరయ
ప్రహ్లాదనారద ॥ పరమభక్తులకునీ
పలుకులు తిరుమంత్ర ॥ భావవిధులు
శబరియహల్యాది ♦ పత్నిలవతులకు
నీనామమేమహా నియమజపము
కరిరాజహనుమంత ॥ ఘనవిభీషణులకు
రక్షగానీదునా ॥ నామాక్షరములు
తే॥ గీ॥ పరమపావనమంగళ ♦ ప్రదముగాదె
రామకృష్ణాదినీదివ్య ♦ నామములను
లక్ష్మివర...... 25

సీ॥ గ్రాహంబు చేజిక్కి ♦ కష్టంబుతో వేద
కరిరాజునవలీల ♦ గాచినావు
శరణన్న యావిభీ ♦ షణునకు నప్పుడే
మెచ్చిలంకారాజ్య ♦ మిచ్చినావు
తండ్రిదండనలకు ♦ నండనీవనివేడు
ప్రహ్లాదు బాధల ♦ బాపినావు
శబరితెచ్చినపండ్లు ♦ చవిచూచిభక్షించి
యుత్తమపదవినీ ♦ వొసగినావు
తే॥ గీ॥ అటులనేనన్ను రక్షించు ♦ మాదరించి
జన్మరాహిత్యపదవిమ్ము శాశ్వతముగ
లక్కవర...... 26

సీ॥ మూడవనెలయందు ♦ ముద్దులబాలుడై
దానవీసంహార ♦ దైత్యుడెవడో
ఏడవనెలయందు ♦ నెగసితృణావర్తు
మెడపట్టుకునిచంపు ♦ మేటియెవడో
ఏడాదికుర్రడై ♦ యెగసి యాశకటుని
పాదంబుతోగూల్చు ♦ బలియుడెవడో
బాలుడై సాహసో ♦ ద్భాసియైతనమేన
మామగు కంసుని ♦ మాపెనెవడో
తే॥ గీ॥ దుష్టనరకాది దైత్యుల ♦ దునిమెనెవడో
అట్టిశ్రీకృష్ణుడవునీవె ♦ యమరవంద్య
లక్కవర...... 27

సీ॥ కృష్ణాయనిపలుక । కృపకనుగష్టముపోవు
భవబంధదుఃఖముల్ । బాసిపోవు
దేవకీసత్పుత్రి । దేవదేవాయన్న
సంసారసాగర । హింసతొలగు
మోహనాకార శ్రీ । ముద్దుకృష్ణాయన్న
కామలోభాదుల । గర్వమడగు
మాధవా యనియన్న । బాధలునశియించి
యీషణత్రియమును । దోషమొడలు
తే॥ గీ॥ జన్మమరణాదిదుఃఖముల్ । సమసిపోవు
కృష్ణనీమహానామ సం । కీర్తనముల.
లక్ష్మీవర......... 28

సీ॥ సంసారమనుతమ । స్సంఘంబులడగునే
భక్తిసారజ్యోతి । ప్రభలులేక
తాపత్రయాభీల । దావాగ్నులారునే
భక్తిసారసువృష్టి । సక్తిలేక
నిశ్శేషసుజ్ఞాన । మోహంబుగల్గునే
భక్తిసారాంజన । రక్తిలేక
సకలదురితదుఃఖ । జలరాసులింకునే
భక్తిసారనుబడ । బాగ్నిలేక
తే॥ గీ॥ భళిరకృష్ణనామామృత । పరమమంత్రి
సారమున్ జీవనౌషధ । సారమిదియె
లక్ష్మీవర...... 29

సీ॥ పాంచాలికినివస్త్ర • బహుళంబుగల్పించె
భవదీయకరుణాసె • శాసనంగ
యలకుచేలవిదురు • ల బాధ్రిరులకుగల్గె
కృష్ణనీకరుణను • తృష్ణపదవి
ముచుకుందమైత్రేయ • ముఖరులందిరిముక్తి
రాధేశమంత్రిసు • బోధవలన
గోపికాస్త్రీలును • గోపకులాదిగా
చోద్యంబుగాముక్తి • చూరగొనిరి
తే॥ గీ॥ పరమపావన మంగళ • ప్రదముగాన
ఏమిచెప్పుదు శ్రీకృష్ణ • నామమహిమ
లక్కవర.......

సీ॥ కావుకావుమటంచు • గాకాసురుడురాగ
కాచిరక్షించిన • నుడవీవ
శిలమైనగౌతము • చెల్వనుపద్రిజం
బున కాంతజేసిన • ఘనుడవీవ
అట్టిమూతాటకి • గొట్టివేగమెగాధి
పట్టియాగముగాచు • దిట్టవీవ
దంతి వత్సలభక్త • చింతామణివి విశ్వ
మునుగాచుచున్నట్టి • ఘనుడవీవ
తే॥ గీ॥ భక్తసంరక్షణబిరుదు • పరగనీవె
గానసీభక్తియేగతి • గానలోల
లక్కవర.......

సీ॥ సంసారసాగర ♦ హింసనుతోలగింప
గోపాలమంత్రింబు ♦ గుర్తుగాదె
మోక్షంబు జేర్చించు ♦ దీక్షకుతగుబాట
కృష్ణనామధ్యాన ♦ తృష్ణగాదె
యీషణత్రయమను ♦ యేరులుదాటింప
గోవిందకీర్తన ♦ నావగాదె
కామమోహాదుల ♦ ఖండించుటకుగాను
కమలాక్షభజనయన్ ♦ గత్తిగాదె
తే॥ గీ॥ యేమిచెప్పుదు శ్రీకృష్ణ ♦ నామమహిమ
నలవిగాదయ్య వర్ణించ ♦ వజునికైన
లక్కవర....... 32

సీ॥ బాల్యంబునందున ♦ భామామణులగూడి
తిరుగుటెగాని నీ ♦ స్మరణలేదు
తరుణంబుననుచాల ♦ దారానుతాదుల
పోషణగాని నీ ♦ పూజలేదు
వృద్ధాప్యమందున ♦ పెద్దసంసారంపు
చింతలోనుంటిమీ ♦ చింతలేదు
చావుసిద్ధంబైన ♦ శమనకింకరులట్లు
పాశంబుననుజుట్టి ♦ ప్రాణములను
తే॥ గీ॥ లాగగొంపోవయుపుడేమి ♦ లాభమింక
నేనిపుడెసేతుగోవింద ♦ నీదుభజన
లక్కవర...... 33

సీ॥ శ్యామలవర్ణ స • త్కోమలాంగశౌరి
శంఖచక్రద్వయ • శస్త్రహస్త
నందయశోదాత్మ • నందనగోపాల
వాసుదేవాత్మజా • వర్తదమన
వత్సబకాదిక • వైరిసంహారకా
గార్థభదైత్యయ • కాలకృష్ణ
కబళితదవశిఖ • కంజజసన్నుత
కంససంహారకా • కంజనేత్ర
తే॥ గీ॥ దేవతాచక్రవర్తివి • దేవదేవ
అలవియేనిన్నువర్ణింప ! నలువకైన
లక్కవర:....... 8

సీ॥ రాసకేళీలోల • రాధాహృదాంభోజ
వసుచోరగోపికా • వర్గమార
నవనీతహారయో * నవమన్మథాకార
వంచితవిద్వేష • ద్వారసమూహా
శ్రితపారిజాతకు • శేశయహితవిధు
లోచనయుగళత్రి • లోకపూజ్య
కాళీయఫణిఫణ • ఘట్టనగోపికా
గీతాప్రమోదసం • గీతలోల
తే॥ గీ॥ వ్యోమకేశాదిసన్నుత • శ్యామలాంగ
సకలదాసావనాశౌరి • జగదధీశ
లక్కవర......

సీ॥ కాళీయఫణమహా ♦ కేళీవిలోలనా
రదగానలోల నీ ♦ రదవినీల
పూతనసంహార ♦ భువనత్రయప్రభో
మురవరకాంతకా ♦ ముద్దుబాల
ధేనుకముఖమష్ట ♦ దానవాంతకశౌరి
శిశుపాలసంహార ♦ చిన్నికృష్ణ
క్రతుపరిపాలకా ♦ కాలయువనయమ
మాగధమదహర ♦ మానివినుత

తే॥ గీ॥ పాలితామరజాల కు ♦ బ్జావిలోల
గోపికానటతస్కర ♦ గోపబాల
లక్ష్మీవర...... 37

సీ॥ శకటాసురహరణ ♦ సర్వజగన్మయ
శంఖచక్రప్రభా ♦ శస్త్రహస్త
జగదంతరాత్మక ♦ సారపదళనేత్ర
ఉద్ధవగురువరా ♦ ఉత్తమాఖ్య
ప్రహ్లాదముఖభక్త ♦ పరిపాలకరిపాల
భుక్తదవానల ♦ పూర్ణతేజ
అర్జునసారధి ♦ యానందదాయక
శ్రీకృతశుభగుణ ♦ శ్రీకరాత్మ

తే॥ గీ॥ దేవకీగర్భసంజాత ♦ దేవదేవ
తలతునుతియింతుధ్యానించు ♦ తగభజింతు
లక్ష్మీవర....... 38

సీ॥ ఘల్లుఘల్లనికాళ్ల । గజ్జెలందెలుమ్రోయ
మొలనూలిఘంటలి ♦ మ్ముగనటింప
రాకేందువదనంబు ♦ రక్తిగాదరహాస
శోభతోజగముల శుభముదెల్ప
భాసురానాశికా ♦ భరణమౌముత్యంబు
బింబాధరముపైన ♦ పెంపుగుల్క
దిద్దినకస్తూరి ♦ తిలకంబుతోగూడి
నిటలతటద్యుతుల్ । నివ్వటిలగ
తే॥ గీ॥ పరయునవమన్మథాకార ♦ మైననీదు
భవ్యదర్శనమీగదే ♦ భక్తునకును
లక్కవర......

సీ॥ వ్రేపల్లెలోగల ♦ గోపభామలయిండ్ల
వెన్నదొంగిలినావె ♦ వేడుకలర
ఘనముగనుయశోద । గట్టెనుకూగోల
రజ్జువందదునీదు ♦ బొజ్జచుట్ట
అండపిండాండ బ్రహ్మాండమంతయుగాంచె
నీముఖంబునతల్లి ♦ నిర్మలముగ
వాసవుఘనశ్శిలా ♦ వర్షమాపవెగోట
గోవర్ధనాద్రినీ ♦ గొడుగుజేసి
తే॥ గీ॥ గోవులనుగాయుచుండగ ♦ గోపకులతో
తెలియలేదయ్యెనీమాయ ♦ నలువయూర
లక్కవర......

సీ॥ పద్మనిచ్చినమామ ♦ పాదోధికనిబహు
మానమర్మాదామభా ♦ నానలంబు
విందారగింపంగ ♦ వేడ్క బిల్చినమామ
గదతేర్చుటాపాద ♦ కట్నమరయ
సర్వవ్యాప్తిమాయ ♦ సురపతినొప్పించి
పారిజాతముగొంట ♦ పసదనంబె
మామాయను ముగోష ♦ మానినులొమ్మరపెట్ట
మానభంగముచేయు ♦ మంచిపనిచె

తే॥ గీ॥ సర్వలోకాధిపతివిసీ ♦ చర్యలిట్లు
వినిమొకాంక్షలు మామల ♦ గినిసియల్లు
రెల్లబాధింతురిదియునీ ♦ వల్లగలిగె
లక్కవర......

సీ॥ వెన్నదొంగిలిమెక్కి ♦ వేదాంతగూఢార్థ
ములబల్కి నరుదేర్ప ♦ గలిగినావు
నేత్రిలకన్నులగీటు ♦ విజ్ఞానవాక్యాళి
మించియుద్ధమునుద్ధ - రించినావు
ఆలమేపుచునాట ♦ లాడుచునవలీల
దావాగ్నిసుధవోలె ♦ ద్రావినావు
మన్నుమెక్కుచునోట ♦ కన్నతల్లికజాండ
కోట్లజూపవెదిన్న ♦ కుఱ్ఱవయి

తే॥ గీ॥ భక్తహృదయాబ్జ సంవాస ♦ ధర్మవాస
ఆస్యసౌందర్యజితచంద్రి ♦ యాదవేంద్రి
పాలితామరజాల గో ♦ పాలబాల
లక్కవర......

సీ॥ పాంచాలికడిగిన ♦ పాకభాండములోని
బలుపాకుధరబల్కి ♦ బ్రహ్మవశపు
కుటుచేతుఁనొత్తు ♦ కుబ్జగంధపుప్రాత
విలువనొంతరయెఱెప్ప ♦ గలడహరి
ప్రీతివిదురుడిచ్చు ♦ పేదసాదముచెల
నలవియేబల్కి కే ♦ సాహిశైన
బిగుదుచెంగునను కు ♦ చేలుండుగట్టిన
పృథుకములెవ్వలదెల్పు ♦ పెద్దగలడ

తే॥ గీ॥ భళిరభక్తులపాలిటి ♦ పారిజాత
మనెడు బిరుదంబురూఢి నీ ♦ కగునుగాని
యితరదైవంబులనువారి ♦ కెట్లుతగును
లక్ష్మీవర.......

సీ॥ చేపిడిగుద్దుతో ♦ శితికంఠుగెల్చిన
నరుడుబృహన్నల ♦ మఱవియనుచు
సురపతిముఖరహ్మ ♦ చూచ్చలమా నరకుని
దెగటార్చు యబలసీ ♦ దేవియనుచు
పూముల్కివేసి య ♦ ప్పురహరునొంచిన
యట్టియనంగుడు ♦ పట్టియనుచు
గజపురిహాలమున ♦ గంగముంపగజాలు
నాతండుబలుడు నీ ♦ యన్నయనుచు

తే॥ గీ॥ గర్వహాబ్రోవుమనుచు నీ ♦ కాళ్ళబడిన
మమ్మువిడనాడుటది శాస్త్రి ♦ సమ్మతంబె
సర్వశాస్త్రార్థవేత్తవి ♦ చర్యలేల
లక్ష్మీవర......

సీ॥ శ్రీరుక్మిణీహృత్కు ॥ శేశయమదభృంగ
కులదైత్యసందోహ ॥ గర్వభంగ
కుబ్జామనోల్లాస ॥ గోపికాపరిహాస
యుక్తవాక్యాభ్యాస ॥ యోగ్యహాస
బాల్యమిత్రకుచేల ॥ భాగ్యసంధాయక
పాకశాసనపుత్ర ॥ పరమమిత్ర
ఫల్గునమనోజ్ఞహా ॥ భావవిచ్ఛేదక
పరమువేదాంతివా ॥ క్పాత్రభవమతి
తే॥ గీ॥ రాజసూయమహాధ్వరా ॥ రాధ్యపాగ
గోపికావర్గహల్లోల ॥ గోపబాల
లక్ష్మీవర...... 45

సీ॥ ఇాదిరాశరలిప్త ॥ చందనంబునుమించి
పత్యకీల్లడవేర్టు ॥ చల్లదనము
థరభక్తినొసగుక ॥ ప్పొరపువిడెంబున
కగ్గమాగోపిక ॥ బుగ్గపోటు
నీలారచితసుమ ॥ మాలనుతలదన్ని
కడుహాయియొసఁగు ॥ కౌగిలింత
మహతీస్వనాత్యంత ॥ మాధుర్యమునుమించె
గోపాలకులవెట్టి ॥ గొల్లముద్దు
తే॥ గీ॥ లెంతొవింతలు నీచర్య ॥ లెన్నవశమె
వేదవేదాంతవేద్యుండ ॥ వాదిదైవ
మరమనీవేగదాకృష్ణ ॥ సరసిజాక్ష
లక్ష్మీవర...... 46

సీ॥ వెఱ్ఱిగొల్లలగుంపు । విబుధేంద్రుఁడాదియౌ
సురవర్గమాయెనో ♦ చోద్యమాకార
ఆలమందలలోన ♦ యంభారవములు
సామగానాద్భుత ♦ స్వనమువింత
పాలమ్మ కొనుగొల్ల । పడుచులెల్లనునీకు
పట్టంపుదేవులా । పద్మవలెను
కడిమిపూగుత్తులు ♦ కౌస్తుభమాణిక్య
సంపదాయెంతోవా । స్వాస్పదంబు

తే॥ గీ॥ తలపమిడనున్న లేగల ♦ పలుపులెల్ల
వెండిపైడియునింపిన ♦ నిందుకొట్లు
ఘోషవైకుంఠనగరమా ♦ శేషశాయి
లక్ష్మీవర...

సీ॥ గోపీకుచస్థలీ ♦ కుంకుమాంకితవక్ష
సంతతభక్తౌఘ । సాధురక్ష
కంసాదిఖలదైత్య ♦ గజఘటాహర్యక్ష
కదనవిఖండిత ♦ మదవిపక్ష
సంఫుల్లనీరజ । సౌభాగ్యదకటాక్ష
నతవర్గసంరక్ష ♦ ణాతిదీక్ష

తే॥ గీ॥ కామితార్థగవిఖ్యాత ♦ కల్పవృక్ష
ఆశ్రయించితిచేరి । చేయకుముపేక్ష
నీవాదిక్కు సుమీరూఢి ♦ నీరజాక్ష
లక్ష్మీవర......

సీ॥ అన్యాంగనలజూచు♦ టఘహేతువందున
జలకమాడెడిపట్ల♦ చాలతప్పు
మఱియునువస్త్రాప♦ హరణంబునింద్యమై
పాపకారణమంచు♦ బుధులు
నగ్నజూచుటమహా♦ నర్థదాయకమంచు
శాస్త్రముల్ వేనోళ్ల♦ జాటవినమె
సాందీపునొద్దను♦ చదివినశాస్త్రంబు
లిందుకాభళిరగో♦ విందకృష్ణ

తే॥ గీ॥ తోయములపేడి పైకిచే♦ తులనుమోడ్చి
వచ్చిపట్టములుగొమ్మాచు। బలికితౌర
దేవనీవింతలవిరిందే♦ తెలియగలడ
లక్కవర 48

సీ॥ యదుకులభూషణా♦ యాదవతోషణా
బలరామసోదరా♦ పాహిపాహి
మురళీసుగాయకా♦ మునికులరక్షకా
పాండవభయహార♦ పాహిపాహి
గోకులవర్ధనా♦ గోపికాలోలాత్మ
భక్తౌఘసన్నుతా♦ పాహిపాహి
తులసీవిభూషణా♦ కలిభయదూషణా
పాపవినాశన♦ పాహిపాహి

తే॥ గీ॥ భక్తమందారనీదివ్య♦ పాదపూజ
సల్పుచుండెదనోకృపా♦ నల్పబోధ్రవు

సీ॥ పార్థసారథివై చు, పార్థునకునుకృప
గీతార్థబోధవి, ఖ్యాతిగాను
దనరనష్టాదశా, ధ్యాయంబులనుబల్కి
ఉపనిషత్సారంబు, నోజదెల్పి
దివ్యనేత్రములిచ్చి, దేదీప్యమానమౌ
విశ్వరూపముజూపి, వేడ్కనల్లు
పార్థుసందేహంబు, బారదోలియురణ
సంగంబిజేయవే, శర్వవినుత
తే॥ గీ॥ బదరికాశ్రమమందు ద, పంబుసల్పు
నరుడు నారాయణుడుమీరె, పరమపురుష
లక్కవర। ....

సీ॥ ఎక్కడిసతినుతు, లెక్కడిచుట్టంబు
లెక్కడిహితులును, మక్కువలర
నెక్కడిసోదరు, లెక్కడితల్లిదండ్రు
లెక్కడిపౌత్రులి, యిలనుగాంచ
నెక్కడిపశుభృత్యు, లెక్కడిరాజ్యంబు
లెక్కడిసౌఖ్యంబు, లక్కజముగ
నెక్కడిసంసార, ముదియంతయునుమాయ
స్వప్నతుల్యముగదా, సరసిజాక్ష
తే॥ గీ॥ యిట్టిభోగంబులందాశ, నీసడించి
నిన్నువేడుటెఘనతర, నిత్యపదవి
లక్కవర॥ ....

సీ॥ పగలస్తమయముల♦ బలికెదునాదగు
కలుకులేనీనామ♦ పరమజపము
హస్తయుగ్మముతోడ♦ ననుదినంబును జేయు
పలురీతిపనులెల్ల♦ పాదసేవ
నవనిపై నిడెడునా♦ యడుగులుపరికించ
దమకునుజేయుచ౯♦ దక్షిణములు
పాన్పుపై నిశలెల్ల♦ పవళించుటలునీకు
వసుధపై సాష్టాంగ♦ వందనంబు
తే॥ గీ॥ గాదలంచుము సతతంబు♦ కమలనాభ
నాదుకోర్కెలనీడేర్చ♦ నళిననేత్ర
లక్కవర॥ 52

సీ॥ పరమభాగవతులు♦ ప్రహ్లాదనారద
బకగార్గ్యభీష్ములు♦ శుకమహర్షి
వ్యాసాంబరీషులు♦ వాల్మీకియత్రియు
గౌతమమాండవ్య♦ కణ్వముఖులు
అర్జునవాశిష్ఠు♦ లకౄరకౌశికుల్
బలివిభీషణులును♦ భార్గవుండు
శౌనకుండంజనీ♦ సూనుండుబృహదశ్వ
ముఖరులౌసద్భక్త♦ మూర్తులెల్ల
తే॥ గీ॥ మిగులవర్ణించలేరన్న♦ మీగుణముల
నేనువర్ణించనేర్తునా♦ నీరజాక్ష
లక్కవర॥ 5

సీ॥ సత్యభామాచిత్త ♦ సరసిజమదభృంగ
నీలనీరదనిభ ♦ నిర్మలాంగ
ఖలవైరిసందోహ ॥ కంజాతమాతంగ
అశ్రాంతకరుణాయు ♦ తాంతరంగ
నారదపనకస ॥ నందనాద్యనుషంగ
సంతతనిగమాంత ♦ సత్ప్రసంగ
సకలలోకశ్రేయ ♦ సంధాయకాపాంగ
సర్వవిపక్షదు ॥ ర్గర్వభంగ
తే॥ గీ॥ ఖండితాసురసముదాయ♦ కదనరంగ
నిందుకృపజూడుమానన్ను ♦ పాండురంగ
దాసుడను గొల్తుగావంగ ॥ దయచెలంగ
లక్కవర........ !

సీ॥ శారదచంద్రికా♦ సమరుచిప్రాయంగ
వీణంబునొకచేత♦ వేడ్కనమర
అమృతోపమానమై॥ యలరారుపాయస
భక్తంబునొకచేత♦ పరిఢవిల్ల
పుండరీకసఖంబు♦ నిందుచందురుగేరు
కాంతులుమెడకిర్దు॥ గంతులిడగ
కనకసూత్రస్ఫీత♦ ఘంటావితానంబు
దిసమొలమోగుచు॥ తేజరిల్ల
తే॥గీ॥ తల్లివెనువెంటముద్దుగా॥ తప్పటడుగు
లలరదిరిగెడుదివ్యాది॥ గంబరుండు
పద్మపత్రాక్షునీవెశ్రీ॥ పతిముకుంద

సీ॥ ధనముకుమించిన♦ ధాటియౌరత్నంబు
రమ్యమౌ మురళీయ॥ రత్నమిదియు
వెలలేని వేడుక♦ వేదాంతరత్నంబు
శ్రీకృష్ణరత్నంబు॥ శ్రేష్ఠమిదియు
చోరులకందని॥ సుందరరత్నంబు
లక్ష్మీకరంబగు॥ రత్నమిదియు
దారిద్ర్యదోషంబు। నార్పురత్నంబు
శ్రీకృష్ణరత్నంబు॥ సిద్ధమిదియు

తే॥ గీ॥ లక్ష్మికిని యిక్క శాశ్వత♦ రత్నమిదియె
రమ్యమౌ కృష్ణమంత్రమౌ♦ రత్నమిదియె
లక్కవర॥ 56

సీ॥ శ్రీకృష్ణుబూజించు॥ చేతులు చేతులు
శ్రీవిష్ణుబొగడెడి♦ జిహ్వజిహ్వ
గోపాలహరిగాంచు॥ చూపులే చూపులు
యదునందనుని మ్రొక్కు♦ నుదురు నుదురు
కమలాక్షుకథవిను♦ కర్ణంబె కర్ణంబు
మాధవునందుండు♦ మనసుమనసు
శౌరివద్దకునేగు♦ చరణముల్ చరణముల్
పురుషోత్తముసనూడి♦ బుద్ధిబుద్ధి

తే॥ గీ॥ దీనరక్షకుతలచెడి♦ దినమెదినము
వేదవేద్యునివర్ణించు॥ విద్యవిద్య
లక్కవర॥ 57

సీ॥ నీలమేఘమునందు ♦ నిలచిన క్రొక్కారు
మెరుపురీతిని సిరి ♦ యురమునందు
కుడిభాగమునసీళ ♦ యెడమభాగంబున
భూదేవి బహురత్న ♦ భూషణములు
బంగరంచులకు సుం ♦ బావస్త్రములుదాల్చి
వెలయంగకస్తూరి ♦ తిలకమలర
లీలగా మెరయుచు ♦ నళి సమూహామురీతి
కుటిలాలకంబులు ♦ నిటలమునను
తే॥ ॥ కనులకాటుక గంధలే ♦ పనము లమర
వరకిరీటంబుగల నిన్ను ♦ నరయకోర్కె
లక్కవర..........

సీ॥ మకుటకౌస్తుభరత్న ♦ మకరకుండలములు
ఘనమేఖ లాంగద ♦ కంకణములు
వరనవమాలికా ♦ వైజయంతులతోడ
నమరుగ్రైవేయక ♦ హారములును
కనకాంబరమునీల ♦ కాంతులనీను దే
హమునందు వెలుగగా ♦ నభయద
కలితదక్షిణకర ♦ కమలంబుపావన
చరణంబులర్పింప ♦ దెరవుచూప
తే॥ గీ॥ వామహస్తాంబుజము కటి ♦ సీమనొప్ప
భక్తకల్ప కవిఖ్యాతి ♦ బరగుదీవు
లక్కవర..........

సీ॥ పాదపద్మంబులు ♦ పాతాళలోకంబు
వరశిరోభాగము ♦ పరమపదము
మధ్యలోకంబులు ♦ మధ్యభాగంబౌను
నేత్రంబులుపద్మ ♦ మిత్రశశులు
శ్రోత్రముల్ దిక్కులు ♦ సుముఖతనాశికా
గ్రంబును సత్యయు ♦ గ్రాంబుగాగ
జిహ్వానీరవహ్నిభుల్ ♦ సిద్ధవాక్కుక్షియం
బోధి బృందంబు సం ♦ పూర్ణమలర
తే॥ గీ॥ నాడులెల్ల బ్రివాహమ ♦ నంగరోమ
ములును వృక్షజాలంబులౌ ♦ పొసగనీకు
లక్ష్మీవర....... 61

సీ॥ శల్యముల్ గాంచనీ ♦ సర్వశైలంబులు
కేశపాశంబులు ♦ శ్రీశనీకు
మేఘజాలంబులు ♦ మిగులప్రాణము గంధ
వాహుండు బాహువుల్ ♦ వాశిగాను
నిండ్రాదులైయొప్ప నింపుగ ♦ గుహ్యేంద్రి
యంబు ప్రజానాథు ♦ డరయనీకు
వృష్ణిసద్వీర్యమై ♦ వెలయుసుస్తనం
బెన్నగ ధర్మంబు ♦ సన్నుతాంగ
తే॥ గీ॥ సారవాగింద్రియంబెన్న ♦ సమతవహ్ని
దంష్ట్రిలునుదండహస్తుండె ♦ తలపనీకు
లక్ష్మీవర....... 62

సీ॥ శ్రీకృష్ణునకుసేవ చేయనిదేహంబు
గాలిలోనిట్టటు కదలుశవము
నిందిరాపతిగాంచ నెరుగని చక్షువుల్
కేకిపించాక్షులు లోకమందు
హరిపూజనములేని హస్తంబులనుగాంచ
నావతెడ్లేగదా నాణ్యమలర
శౌరికథలువిన నేరనికర్ణముల్
పర్వతబిలములు పరగగాంచ

తే॥ గీ॥ వరదునామంబు పొగడని వక్త్రములర
డోలువాయిద్యసమముగో పాలకృష్ణ
లక్కవర। 62

సీ॥ సద్గురునాజ్ఞను శ్రవణసంకీర్తనల్
వందనార్చనములా నందమలర
సఖ్యంబుసేవయు సదమలాత్మార్పన
దాస్యముల్ చింతస ద్ధర్మముగను
నవవిధభక్తితో నారాయణునియందె
చిత్తంబునిల్పియు సేవజేతు
నిటువంటిసద్భక్తి యెప్పుడునాయందు
నిలచియుండెడిబుద్ధి నెలమినిమ్ము

తే॥ గీ॥ భక్తసంరక్షణానంద పావనాత్మ
మానిచిత్తాబ్జభృంగ శ్రీ గానలోల
లక్కవర। 63

సీ॥ జీవముండగనిన్నె ♦ చిత్తంబులోచేర్చి
స్తోత్రింబు సల్పెద ♦ సుస్థిరముగ
కఫవాతపైత్యముల్ ♦ కప్పియుండగనిన్ను
ధ్యానించలేనేమొ ♦ తలపలేనొ
దీపముండగనింట ♦ నోపికపనులెల్ల
జక్కపెట్టుకొనిన ♦ చందముగను
భద్రింబుతోరామ ♦ భద్రాయటంచును
యిప్పుడేతలపోతు ♦ నిందిరేశ
తే॥ గీ॥ చిత్తమందున మరువక ♦ శేషశయన
నిన్నుస్మరియింతు తలపోతు ♦ నిశ్చలముగ
లక్ష్మీవర॥ 64

సీ॥ జన్మమేచింతయు ♦ జరయును చింతయూ
భార్యయుచింతయై ♦ బరగుచుండు
అన్నిటసంసార ♦ మధికమూ చింతయూ
నాశయుచింతయూ ♦ వాసిగాను
కర్మంబు చింతయూ ♦ గడువడిసుతులును
చింతయూనీపూజ ♦ చేయకున్న
నరలోకమేచింత ♦ నరకంబుచింతయూ
శ్రీహరినీచింత ♦ చేయకున్న
తే॥ గీ॥ నిన్నుచింతించదొలగును ♦ అన్నివెతలు
గాన కరుణించు నీచింత ♦ గల్గునట్లు
లక్ష్మీవర॥...... 65

సీ॥ నామదియందున ♦ కామలోభాదులు
నివసించియున్నారు ♦ నిర్భయముగ
వారాగ్గురునుమహా ♦ వైరులై జానమన్
రత్నంబుకాజేయు ♦ యత్నమునను
బాధించుచుంటనీ ♦ భక్తియన్ పలికినై
కోటనీపాదముల్ ♦ గొల్తునెపుడు
అయువంతయుక్షీణ ♦ మైపోవుచున్నది
కాచిరక్షించుమిదా ♦ కమలనాభ

తే॥ గీ॥ భక్తదీనార్త మందార ♦ భవవిదూర
పరమకరుణాంతరంగ శ్రీ ♦ పాండురంగ
లక్కవర........ 66

సీ॥ నీటియందున బుగ్గ ♦ నిత్యమెంతయుగాని
దేహంబుయిదియని ♦ తెలియలేరు
ఓటిమిత్రోడను ♦ నూరేండ్లు బ్రతికిన
వల్లకాటికిజేరు ♦ కల్లగాదు
అట్టహాసంబాచు ♦ చుట్టాలుసుతులునీ
జీవమున్నవఱకె ♦ చేరుదురిల
యీషణత్రియమను ♦ యేరులుదాటించు
నాణ్యమానీమంత్రి ♦ నౌకగాదె

తే॥ గీ॥ కృష్ణనామంబు శరణము ♦ తృష్టముగను
పరమభక్తులకానంద ♦ పర్వమిదియె
లక్కవర॥ 67

సీ॥ బ్రహ్మాదిమునులకు ♦ బాగైనమంత్రంబు
మహిచింతలణచెడి ♦ మంత్రమిదియ
దుఃఖ భవముబాప ♦ దొడ్డదీ మంత్రంబు
మహితామృతపరమ ♦ మంత్రమిదియ
సర్వైశ్వర్యైక్యసం ♦ సాధనమంత్రంబు
మహనీయవేదాంత ♦ మంత్రమిదియ
సంసారతారక ♦ జగదేకమంత్రంబు
మహితమోక్షముగూర్చు ♦ మంత్రమిదియ

తే॥ గీ॥ జన్మపావనమంత్రంబు ♦ జగతికెల్ల
మంత్రరాజంబునీనామ ♦ మహిమగాదె
లక్కవర॥....... 68

సీ॥ గోవింద కేశవ ♦ గోష్ఠిపాలకా
శ్రీధరమురహారీ ♦ శ్రీశవిష్ణు
నారాయణాచ్యుత ♦ నందగోపాత్మజ
ప్రద్యుమ్నానరశింహ ♦ పద్మనాభ
వైకుంఠపరమాత్మ ♦ వాసుదేవాహరి
శార్ఙ్గిపీతాంబరా ♦ శ్యామలాంగ
పన్నగాద్రిశయన ♦ పక్షివాహనదేవ
పంకజలోచనా ♦ పరమపురుష

తే॥ గీ॥ లోకనాయకవరద త్రి ♦ లోకపూజ్య
లలితచారిత్రశ్రీకృష్ణ ♦ జలజనేత్ర
లక్కవర........ 69

సీ॥ వేయుశీర్షంబులు ♦ వేయునేత్రంబులు
వేయుఫాలంబులు ♦ వేదవేద్య
కోట్యర్కలేకమా ♦ మేటిసత్కాంతుల
విశ్వరూపుండవై ♦ వెలయుదీవు
పరిపూర్ణచిన్మయ ♦ పావనవిశ్వేశ
పరమార్థకేశవ ♦ ప్రణుతపక్ష
సర్వేశ్వరా భక్త ♦ సంరక్షణాకృష్ణ
కరిరాజపాలశ్రీ ♦ కంఠమిత్ర
తే॥ గీ॥ అంతయును నీవెగా నీయు ♦ దంతమెన్న
చిలువ రాజైన వర్ణింప ♦ నలవిగాని
లక్కావర॥ 70

సీ॥ ఆదినారాయణా ♦ ఆపదోద్ధారకా
శ్వేతవాహనమిత్ర ♦ శ్రీకళత్ర
అలకుచేలునిచేతి ♦ యటుకులుభక్షించి
నెలమిని సంపద ♦ లిచ్చినావు
విజయునికినిమహా ♦ విశ్వరూపముజూపి
ముచికుందునకు నీవె ♦ ముక్తిపదవి
హరికృష్ణయనినేడ ♦ నక్షయాంబరములు
మెచ్చియాపాంచాలి ♦ కిచ్చినావు
తే॥ గీ॥ యిట్టిసద్భక్తులనుగాచి ♦ నట్టు గతిని
నన్నుకరుణించునాతండ్రి ♦ నందతనయ
71

సీ॥ ధనము సంపాదించ ♦ మనసునదుఃఖంబు
యాధనంబునకై య ♦ హర్నిశంబు
కాచియుండుటె చాల ♦ ఘనతరదుఃఖంబు
యావిత్తమును చోరు ♦ లపహరించ
గనుదుఃఖమా ధన ♦ మును వెచ్చమును చేయు
నధికదుఃఖంబౌను ♦ పృథివిలోను
బహుళదుఃఖములకు ♦ ప్రాప్తగు విత్తంబు
విత్తవంతుల కేది ♦ చిత్తశాంతి
తే॥ గీ॥ పూటబత్తెముమాత్రమే ♦ పొసగనిచ్చి
కరుణనాకిమ్ము నీపాద ♦ కమలసేవ
లక్ష్మీవర...... 72

సీ॥ సత్యమేగదతల్లి ♦ జగతికిపేక్షించ
తండ్రిసుజ్ఞానంబు ♦ తథ్యమలర
సోదరుల్ ధర్మంబు ♦ సుస్థిరంబగుదయ
సఖుడును సమరస ♦ శాంతబుద్ధి
ధర్మపత్నియనంగ ♦ దనరునుమరియోర్పు
నుత్తమసుతుడందు ♦ రుర్వియందు
వీరలార్వురెనాకు ♦ కూరుచుబాంధవు
లని నీవె సెలవిచ్చు ♦ నతులనీతి
తే॥ గీ॥ నామనంబున దిటవుగా ♦ నాటునట్లు
కరుణరక్షించు విజ్ఞాన ♦ కలితుజేసి
లక్ష్మీవర...... 73

సీ॥ ఆదినారాయణా ♦ యబ్జజభవముఖ
సన్నుతచరితయా ♦ జగతియందు
భూదేవి మొఱవిని ♦ భూభారమడపంగ
ధర్మసంస్థాపనా ♦ ర్థంబుబుట్టు
దుష్టశిక్షణమును ♦ శిష్టరక్షణమును
సల్పినదశరూప ♦ థారివయ్య
సర్వలోకాధార ♦ సర్వేశ శ్రీకృష్ణ
భక్తావనోల్లాస ♦ భవవినాశ

తే॥ గీ॥ దండిబహిరంతరంబుల ♦ నిండియుండు
పరమ దైవంబవనివిను ♦ భజనజేతు
లక్కవర....... 74

సీ॥ ముగ్రిచ్చుసోమకునగ ♦ ముదమొప్పవధియించి
నాల్గువేదంబులు ♦ నలువకొసగు
మత్స్యావతారనీ ♦ మరుగుజొచ్చితినింక
నీమహామహిమలు ♦ నీకెయెఱుక
బృందారకులువేడ ♦ మందరగిరినెత్తి
వాసిగాసుధగల్గ ♦ జేసినట్టు
కూర్మావతారనన్ ♦ గూర్మితోనేలుమా
నీదివ్యలీలలు ♦ నిర్మలముఖ

తే॥ గీ॥ వసుథచాపగచుట్టు నా ♦ యసురుద్రుంచి
కూర్మిజగములబ్రోచిన ♦ క్రోడరూప
లక్కవర....... 75

సీ. ప్రహ్లాదుడన్ భక్తు • బాధించునాహేమ
కశ్యపువధియింప • గాదలంచి
డింభకుడును వేడ • స్తంభమందునబుట్టి
నరశింహామూర్తివై • బరగతీవ
బలిచక్రివర్తిని • బంధించుపనికై
వామనవేషివై • వగలితీవె
ధరణిగలరాజు • వరులను దండించ
పరశురామాఖ్యను • ప్రబలితీవె

తే॥ గీ॥ యనుచు జేసెదనీ స్తవ • మంబుజాక్ష
అమరవందితగోపక్ష • స్వామురారి
లక్ష్మవర....... 76

సీ॥ రాక్షసాంతకనీవె • రామావతారమై
యలవిభీషణుబ్రోచి • తభయదాన
కంకణబిరుదాంక • ఘనతరబలరామ
శ్రీకృష్ణరూపను • శ్రీకరాత్మ
కంసాదులనువేగ • ఖండించిదురమున
దుర్యోధనాదుల • ద్రుంపజేసి
రాజ్యంబుయాధర్మ • రాజునకిప్పించి
శ్రీజగన్నాథంబు • చేరియుంటి

తే॥ గీ॥ పరమబౌద్ధావతారమై • పరగితయ్యా
సర్వరూపంబులునీవె • సారసాక్ష
లక్ష్మవర....... 77

సీ॥ సుజనౌఘపాలన ♦ కుజనౌఘసంహార
ణార్థంబుగాభూమి ♦ నవతరించు
కలికిరూపుండవై ♦ కలియుగభక్తుల
కిష్టార్థసంపద ♦ లిత్తువీవె
శేషాచలంబందు ♦ శ్రీవేంకటేశాఖ్య
నలమేలుమంగ తా ♦ యాదుపతివి
యిన్నిరూపంబుల ♦ యీశ్వరుండవునీవె
సర్వజీవాత్మక ♦ సాక్షిరూప
తే॥ గీ॥ శ్రీరమానిత్య సుఖదాయి ♦ శేషశాయి
భక్తరక్షణ ఘనతృష్ణ ♦ బాలకృష్ణ
లక్కవర....... 78

సీ॥ తల్లిదండ్రులుకల్ల ♦ తనయులు మరికల్ల
బంధువులునుకల్ల ♦ పరగగాంచ
హితులనగాకల్ల ♦ క్షితిసోదరులుకల్ల
పశుధనాదులుకల్ల ♦ పన్నుగాను
దేహేంద్రియాదులు ♦ స్నేహాకాదులుకల్ల
అష్టభోగంబులు ♦ నరయకల్ల
యిల్లువాకిలికల్ల ♦ యిల్లాలుమరికల్ల
భ్రాంతికోర్కెలు కల్ల ♦ పరమపురుష
తే॥ గీ॥ అన్నికల్లలుగామది ♦ నెన్నినీదు
చరణసేవను సల్పుటే ♦ జన్మఫలము
లక్కవర....... 79

సీ॥ పల్లవాధరులైన ♦ గొల్లభామలగూడి
యుల్లమునందు రం ♦ జిల్లువాడ
వెన్నదొంగవుతల్లి ♦ కన్నిలోకంబులు
నోటజూపినయట్టి ♦ మేటివీవు
మల్లరంగమునందు ♦ మల్లులజెండాడి
మామయైనాకంసుని ♦ మాపితీవు
కొల్లగనీమాయ ♦ వెల్లివిరియజేసి
సల్లాపమునక్రీడ ♦ సలుపుదట్లు

తే॥ గీ॥ కృష్ణమాధవగోవింద ♦ వృష్ణివంశ
దీపకానన్ను గావుము ♦ దేవదేవ
లక్ష్మీవర...... 80

సీ॥ బ్రహ్మనిష్ఠులకును ♦ ప్రథమపుష్పమహింస
యనగ నింద్రియనిగ్ర ♦ హంబెపుష్ప
మునుసర్వభూత ద ♦ యను నిర్వహించుట
పుష్పంబుశాంతియే ♦ పుష్పమౌను
పాలుపొంద తపమొక ♦ పుష్పంబునిశ్చల
ధ్యానమేపుష్పమౌ ♦ తథ్యముగను
సత్యవిజ్ఞానముల్ ♦ చక్కనికుసుమములు
నిర్గుణపూజకై ♦ నిర్ణయములు

తే॥ గీ॥ నష్టవిధ పుష్పములగూర్చి ♦ హారమొకటి
నిష్టనీకిచ్చి శ్రీకృష్ణ ♦ నిన్నుగొల్తు
లక్ష్మీవర....... 81

సీ॥ మూఢచిత్తమ నీకు । మోక్షసన్మార్గంబు
దెలిపెద సర్వంబు ♦ తేటగాను
సతిసుతాదులు రారు । చావుకాలంబందు
శ్రీహరిధ్యానంబె ♦ శ్రేష్ఠకరము
గతజన్మముల పుణ్య ♦ కర్మంబునన్ గల్గు
ధనమది దాసితో ♦ గనుము తృప్తి
యిచ్చినమాత్రమే ♦ యిచ్చును దేవుండు
హెచ్చుగా కోరిన ♦ నివ్వబాల
తే॥ గీ॥ దనుచు బోధింతు నామన ♦ మట్టు నెఱిగి
సతము నీయందు నిల్పు సం ♦ గతియొసంగు
లక్ష్మీవర....... 82

సీ॥ స్త్రీల గుబ్బలయందు ♦ చిత్తంబు నిల్పియు
బంగరు గిండ్లని ♦ రంగుగాను
వర్ణించనేటికి ♦ వైరాగ్యమున గాంచ
రుధిరమాంసములవి ♦ రూఢినమ్ము
ఇట్టి కాయంబటి ♦ హేయమైయొప్పుచు
నళినపత్రంబందు । జలముపగిది
సమయునదెప్పుడో ♦ క్షణభంగురంబౌచు
నింతమాత్రమునకీ ♦ వింతలేల
తే॥ గీ॥ జతురనటమూర్తి గో ♦ పాలచక్రవర్తి
నిన్ను భజియించుటే గదా ♦ నిత్యపదవి
లక్ష్మీవర....... 83

సీ॥ ధనము తెచ్చువరకు ♦ దారాసుతాదులు
ప్రేమించుచుందురు ♦ ప్రియముగాను
ధనహీనుడగును వృ ♦ ద్ధాప్యంబున నతని
తలచరునోకరైన ♦ తథ్యముగను
ఉసురు దేహంబందు ♦ నున్నకాలంబె
కుశలంబుగాంతురు ♦ కూర్మిమీర
నినుమంతయూపాణ ♦ మెడలినశవమని
భార్యసైతము భీతి ♦ పారిపోవు

తే॥ గీ॥ నిట్టిసంసార గాధనా ♦ కేల నీదు
పాదసేవయెనాకొసం ♦ భక్తరక్ష
లక్ష్మీవర....... 84

సీ॥ సకలరోగంబుల ♦ సమయజేయును ఘోర
కలిదుఃఖబాధల ♦ నులిమివైచు
భవబంధములబటా ♦ పంచలుగావించు
రాగమోహాంబుల ♦ రాలగొట్టు
కామలోభాదుల ♦ ఖండించబాగుగా
యీషణత్రయముల నెగరగొట్టు
విజయమహాలక్ష్మి ♦ వేగంబెదరిజేర్చు
పారదోలునుమహా ♦ పాపములను

తే॥ గీ॥ కృష్ణనీదివ్యనామసం ♦ కీర్తనములు
నామమహిమను వర్ణించ ♦ నాకువశమె
లక్ష్మీవర....... 85

సీ॥ వేదశాస్త్రపురాణ ♦ విద్యలుచదివియుండి
యెంతపూజితుడైన ♦ నేమిఫలము
చేరికాననమందు ♦ ఘోరతపోనిష్ఠ
నెట్టినిర్మలుడైన ♦ నేమిఫలము
అష్టభోగైశ్వర్య ♦ మనుభవించుచు చాల
నిలధనపతియైన ♦ నేమిఫలము
సుతులునుసతులును ♦ హితులునుబాంధవు
లెందరున్ననుగాని ♦ నేమిఫలము

తే॥ గీ॥ అడవిగాచిన వెన్నెల ♦ యట్లుగాదె
ఫలములేదింక నీభక్తి ♦ పదవిలేక
లక్కవర....... 86

సీ॥ జగతిపై మానవ ♦ జన్మంబు శతవర్ష
పరిమితంబునుగాదె ♦ పరగనిందు
నేబదివత్సరా ♦ లెలమినిద్రారూప
మున రాత్రికాలమై ♦ చనునుగాదె
తక్కిన సగముప ♦ త్సరములలో బాల్య
కైశోరకౌమార ♦ కర్మగతుల
నిరువదివర్షంబు ♦ లరుగును కడమ ము
ప్పదివత్సరములందు ♦ పన్నుగాను

తే॥ గీ॥ సతిసుతాదులభ్రాంతిలో ♦ చాలచిక్కి
కామలోభాదులచె నిన్ను ♦ గాంచరహహ
లక్కవర...... 87

సీ॥ కాషాయవస్త్రముల్ ♦ కరమొప్పధరియించి
దండకమండలాల్ ♦ దాల్చువారు
రుద్రాక్షమాలలు ♦ రూఢిగా మెడవేసి
ద్వాదశపుండ్రముల్ ♦ దాల్చువారు
నీళ్లలో మునుగుచు ♦ నిర్మలంబిదియని
సవ్యాపసవ్యముల్ ♦ చల్లువారు
కంఠమూతలువేసి ♦ ఘనయోగిమౌనని
యొప్పుగాజపమాల ♦ దిప్పువారు
తే॥ గీ॥ భక్తమందారనీపాద ♦ భక్తులకును
చాలతక్కువయిది శాస్త్ర ♦ సమ్మతంబు
లక్కవర....... 88

సీ॥ పరగనూరేడులు ♦ పరిమితంబరుగాని
నమ్మరాదామాట ♦ సమ్మతముగ
పుట్టినస్థలమందొ ♦ పొలుపొందపరదేశ
మందొగుంటనొగుహ ♦ యందొగుట్ట
నోలేక తోవనో ♦ యుదకమధ్యంబునో
పట్నంబునో లేక ♦ పల్లెయందొ
యెప్పుడో యేవేళొ ♦ చెప్పుటెంతయులేక
చావుసిద్ధంబగు ♦ సత్యముగను
తే॥ గీ॥ గానజలబుద్బుదముసాటి ♦ కాయమనుచు
నిన్ను నిప్పుడెస్మరియింతు ♦ నీలవర్ణ
లక్కవర...... 89

సీ॥ ధరనుమకరముఖ ♦ దంష్ట్రిలమాలిక్య
మెచ్చుగా బెకలింప ♦ వచ్చుగాని
నతిభయంకరమైన ♦ యల్లకల్లోలమౌ
వారధిదాటంగ ♦ వచ్చుగాని
ఘోరసర్పము మెడ ♦ గుసుమదామంబుల
వైచుచుదరిజేర ♦ వచ్చుగాని
విసుకుజెందకనైన ♦ నిసుకలో తైలంబు
దివ్యతరంబుగా ♦ దీయవచ్చు
తే॥ గీ॥ గానిభవదీయ పాదాబ్జ ♦ భక్తిహీను
దేర్పసాధ్యమెయని తోచు ♦ దేవదేవ
లక్కవర...... 90

సీ॥ ధరను మానవజన్మ ♦ మరుదట్లుదొరికిన
పురుషజన్మముగాంచు ♦ టరయనరుదు
పురుషుడై బుట్టిన ♦ పరమార్థమునుగోరు
కాంతసిద్ధించుట ♦ ఘనతరంబు
యాకాంతగల్గిన ♦ నష్టభోగములును
సంతానమబ్బుట ♦ సందియంబు
సంతానముండిన ♦ శాంతసద్గుణములు
వారికబ్బినగదా ♦ వరసుఖంబు
తే॥ గీ॥ అన్నిటికిమిన్ననీదు పా ♦ దాబ్జభక్తి
యున్ననేగాని యవియన్ని ♦ సున్నగాదె
లక్కవర....... 91

సీ॥ నందనందనకృష్ణ ♦ మందరోద్ధారక
మదనగోపాలశ్రీ ♦ యదుకుమార
గోవర్ధనోద్ధార ♦ గోకులసంచార
గోపకులాంబుధి ♦ కువలయాప్త
గోవిందగోపాల ♦ గోపీమనోహరా
గోపరిపాలక ♦ గోపబాల
దేవకీనందనా ♦ దేవేంద్రిముఖనుత
దీనజనావనా ♦ దేవదేవ

తే॥ గీ॥ రాధికాలోలగోవింద ♦ రామకృష్ణ
నిన్ను నాత్మదలచినేని ♦ నిత్యపదవి
గానకరుణించునన్నింక ♦ ఖండితముగ
లక్కవర....... 92

సీ॥ పోకుండతప్పునే ♦ భువియందుదేహంబు
నెంతబోషించిన ♦ నేమిఫలము
రాకుండదప్పునే ♦ లాభనష్టములును
కానసభూమిలో ♦ గాపకున్న
గాకుండదప్పునే ♦ ఘనభోగభాగ్యముల్
పూర్వజన్మాంతర ♦ పుణ్యవశత
లేకుండదప్పునే ♦ లేములీసిగలును
దైవశాసనమున ♦ ధాత్రియందు

తే॥ గీ॥ గానకర్మానుభవములీ ♦ గాధలేల
నిన్ను మదినమ్మిగొల్చుటే ♦ నిత్యసుఖము
లక్కవర.... .. 93

సీ॥ సుఖముగల్గించును ♦ కోరులపాల్గాదు
ధర్మంబుదెల్పుని ♦ ద్యాధనంబు
సత్కీర్తినబ్బుయా ♦ చకులకొసంగిన
తరగవిదిదియెవి ♦ ద్యాధనంబు
నేయుగాంతంబైన ♦ నెడకర్వాణ
సాధకంబగునువి ♦ ద్యాధనంబు
సప్తసంతానముల్ ♦ గుప్తసంపదయును
తాల్మియునిచ్చువి ♦ ద్యాధనంబు
తే॥ గీ॥ గానవిద్వాంసుడై హరి ♦ గానలోల
యనుచునిన్గొల్వ గాదగున ♦ నుదినంబు
లక్కవర...... 94

సీ॥ అదివిజ్ఞానంబు ♦ నలవడజేయును
విద్యాధనముగాదె ♦ విశదముగను
గురువులకెల్లను ♦ గురువౌచు బరదేశ
విఖ్యాతిడగుగాదె ♦ విద్యవలన
సకలభూమీశ్వర ♦ నికరపరిపూజ్యంబు
మరిగు ప్రథనమన ♦ బరగువిద్య
వరదేవతయునౌచు ♦ బురుషార్థములగూర్చు
విశ్రుతమార్గంబు ♦ విద్యగాదె
తే॥ గీ॥ అట్టివిజ్ఞానవిద్యదా ♦ నభ్యసించి
భక్తినీకథలెప్పుడు ♦ పాడవలయు
లక్కవర....... 95

సీ॥ క్షీరసాగరమందు ♦ శేషశాయిగనుండు
భక్తసంరక్షమాం ♦ పాహిపాహి
కరిరాజపరిపాల ♦ గానలోలాకృష్ణ
పాపవిఖండన ♦ పాహిపాహి
గోవిందవిఠ్ఠల ♦ గోపాలవిఠ్ఠల
పండరీరంగమాం ♦ పాహిపాహి
కస్తూరిరంగశ్రీ ♦ కంఠాప్తకేశవ
పరమదయాకరా ♦ పాహిపాహి

తే॥ గీ॥ బాలగోపాలకృష్ణమాం ♦ పాహిపాహి
పరమపదనివాసాశౌరి ♦ పాహిపాహి
లక్కవర...... 96

సీ॥ పరిమళమునులేని ♦ విరులునునార్యులు
లేనిపురంబును ♦ దానమివ్వ
గనులేనికరయుగం ♦ బునుదీపముండని
సౌధంబుసద్భక్తి ♦ చాలలేని
పూజదాతయుగాని ♦ పురుషునిజీవంబు
పగగంగ పతిలేని ♦ భామరూపు
స్థిరముగానుండని ♦ చిత్తంబుయతిదగ
లేనట్టిమఠమును ♦ ధేనువులును

తే॥ గీ॥ లేనిదొడ్డియు చంద్రుడు ♦ లేనిరాత్రి
విధమునీభక్తిలేనియా ♦ యధముబ్రతుకు
లక్కవర....... 97

సీ॥ గురువనబ్రహ్మయె ♦ గురువనవిష్ణుండు
గురువనరుద్రుండు ♦ గుర్తుగాను
గురువరుడనగనీ ♦ గుర్తుదెల్పెడివాడె
యతడెపోబ్రహ్మంబు ♦ నరయుమాధి
సతతంబు సద్గురు ♦ సంప్రాప్తికై నీదు
పాదముల్ గొల్చెద ♦ భక్తితోడ
సద్గురుముఖమున ♦ సర్వేశనీదివ్య
సందర్శనంబబ్బు ♦ సత్యగతిని
తే॥ గీ॥ శివుడుగురురూపమునవచ్చి ♦ చెప్పగాదె
యనెడినార్యోక్తిపగిదిన ♦ న్నాదరింపు
లక్కవర...... 98

సీ॥ సద్గురు పాదకం ♦ జాతముల్ సేవింప
కనులేదువైరాగ్య ♦ ఘనసుపదవి
దేశికు నపాద ♦ తీర్థంబుగ్రోలక
గానిరాదట్టివి ♦ జ్ఞానమహిమ
దేశికవర్యుని ♦ దివ్యప్రసాదంబు
గొనకగల్గునెభక్తి ♦ మననదీక్ష
సద్గురుబోధార్థ ♦ సారంబుదెలియక
గలుగునేముక్తియు ♦ ఘనతగాను
తే॥ గీ॥ అల్లుసద్గురుమూర్తివై ♦ యమరుదీవె
నీగురూపదేశమెనాకు ♦ నిత్యసుఖము
లక్కవర...... 99

సీ॥ గీతోపదేశంబె ♦ పాతకదూరంబు
కృష్ణార్జునులబోధ ♦ కృపనుగనగ
నుత్తమంబైనస ♦ ర్వోపనిషత్తులే
ధేనువులై యొప్పె ♦ దివ్యముగను
నీధేనువులక్షీర ♦ మేకాంతముగకృష్ణ
పరమాత్మబితుకుచు ♦ పావనముగ
ఖ్యాతియగాచున్న శ్రీ ♦ గీతామృతమెపాలు
పరగగోవత్సమన్ ♦ పార్థునకును
తే॥ గీ॥ నిచ్చుచుంటివియాక్షీర ♦ మెచ్చుగాను
ననుభవానందపరులైనా ♦ ఘనసుబుద్ధు
లనెడితమయాజ్ఞనిష్కామ్య ♦ నతులనితి
లక్కవర.... ... 100

సీ॥ పంచకర్తలకును ♦ పంచభూతంబుల
కధిపతివై యుండి ♦ యలరుదీవె
పంచతన్మాత్రల ♦ పంచేంద్రియంబుల
కధ్యక్షుడై యుండి ♦ యలరుదీవె
పంచకళానంద ♦ పంచశక్తులకును
నగ్రేసరుండవై ♦ యలరుదీవె
పంచముద్రలకును ♦ పంచవర్ణంబుల
కావలమెలగుచు ♦ నలరుదీవె
తే॥ గీ॥ పంచకోశంబులకుచాల ♦ మించువాడ
పంచసభములపైమించి ♦ బరగుదీవె
లక్కవర....... 101

సీ॥ తల్లిగర్భమునందు ♦ తొల్లితా చదివిన
చదువంతమరచిసం ♦ సారియగుచు
నీమాయత్రియమన ♦ నెసగుపాశంబున
గట్టుబడుచు ఘోర ♦ కర్మములను
చాలగాజేయుచు ♦ సద్ధర్మదూరులై
నింద్రియంబులుతన్ను ♦ నీడ్చుచుండ
కాలంబుదీరిన ♦ గాలభటులువచ్చి
గొంపోవనోర్చక ♦ గోలవెట్టు

తే॥ గీ॥ నట్టిబాధలులేకుండు ♦ నట్టుతెరవు
భవ్యభవదీయపాదాబ్జ ♦ భక్తిగాదె
లక్కవర....... 102

సీ॥ మనుజునకునుగాంచ ♦ మణిరత్నభూషణా
లెన్నిధరించిన ♦ నేమిఫలము
చంద్రహారంబులు ♦ చక్కనౌభుజకీర్తు
లెన్నిశృంగారించ ♦ నేమిఫలము
చందనలేపన ♦ సత్కుసుమాదిక
లెన్నిధరించిన ♦ నేమిఫలము
స్నానసంధ్యాదులు ♦ జపతపంబులునిచ్చ
లెన్నిజేసినగాని ♦ నేమిఫలము

తే॥ గీ॥ పరమభూషణమౌజ్ఞాన ♦ పదవినేర్చి
అంచితంబుగ నిన్నుకీ ♦ ర్తించవలయు
లక్కవర...... 103

సీ॥ భువియందుజీవుండు ♦ పుట్టుటకును వియ
న్మండలమందున ♦ మసలుచుండి
యలసోమసూర్యమం ♦ డలమున దిరుగుచు
మేఘమందునజొచ్చి ♦ మేలుగాను
బిందురూపంబును ♦ బొందిసస్యములందు
జేరిధాన్యంబులై ♦ జీవులకును
ఆహారమైహృద ♦ యాంతరంబునజేరి
శుక్లశోణితగతి ♦ జూడనొప్పి
తే॥ గీ॥ సతిపతులుగూడపిండమై ♦ సతులగర్భ
నరకమునపొరలాడుచు ♦ ధరణిబుట్టి
మసలుచుండుదురిదనిదు ♦ మాయగాదె
లక్కవర....... 104

సీ॥ ధరనుపిండోత్పత్తి ♦ వరుసక్రమంబును
వివరింతుసర్వంబు ♦ విశదముగను
పురుషుండు భుజియింప ♦ పగనీయన్నంబు
హృదయపద్మంబున ♦ పదిలమైన
జఠరాగ్నివలనప ♦ చనమౌచురసముగా
నగుచునునారస ♦ మరయరక్త
మట్టుల మారుచు ♦ నారక్తమేసప్త
వాసరంబులకును ♦ మాంసమగును
తే॥ గీ॥ అట్టిమాసంబుమెదడుగా ♦ నగునుసప్త
ఘస్రములకట్లు నీమాయ ♦ ఘనతవలన
లక్కవర...... 105

సీ॥ ఏడుఘస్రములకు ♦ నెలమియౌ మెదడట్టు
నెమకలుగామారు ♦ క్రమముగాను
ఇట్టిశల్యంబులు ♦ నేడుదినములకు
మజ్జయాగదనిట్టు ♦ మజ్జశోణి
తంబగు సప్తది ♦ నంబుల సతులకు
పురుషులకగుశుక్ల ♦ మరయనట్లె
శుక్లశోణితములె ♦ జూడపిండోత్పత్తి
కసికారణంబయ్యె ♦ వనితమగను
తే॥ గీ॥ ప్రేమగలియంగవింతగా ♦ పిండమమరె
నిక్కమింతయు నీమాయ ♦ నేర్పుగాదె
లక్కవర...... 106

సీ॥ కరమొప్పస్త్రీయొక్క ♦ గర్భగోళంబున
వికసించియున్నబు ♦ తుకమలమున
పురుషునిశుక్లంబు ♦ పొరిపద్మలోచనా
శోణితంబునజేరి ♦ సుస్థిరముగ
నేకమైయొనరంగ ♦ నేకరాత్రికినంత
గుజ్జురూపముగాంచు ♦ గుర్తుగాను
యాగుజ్జుపరికించ ♦ నైదురోజులకును
నీటిబుగ్గయుబలి ♦ సాటినిలచు
తే॥ గీ॥ దశదినంబులకాబుగ్గ ♦ విశదగతిని
పెరుగునంతంతకంతను ♦ దరమునందె
లక్కవర...... 107

సీ॥ శేటగాపదునైదు ♦ దినముల కదియెపి
డాకృతిదాల్చునా ♦ శ్చర్యమలర
నెలమినాపిండమే ♦ యిరువదిరోజుల
కునుగట్టిపడుచుండు ♦ ఘనతపంచ
వింశతిఘనస్రముల్ ♦ వేడ్కనట్లగగా
మానుషాకృతినొంది ♦ మరియునంత
పంచభూతములావ ♦ రించెనుతనుపరి
నొప్పునుశీర్షంబు ♦ నొక్కనెలకు
తే॥ గీ॥ రెండవనెలయందునుగాంచ ♦ పిండమునకు
మొలచుమేదస్స్వరపాద ♦ ములునుఘనత
లక్కవర.... .. 108

సీ॥ వలనొప్పమూడవ ♦ నెలయందునెముకలు
వెండ్రికల్మజ్జయు ♦ వివరముగను
మరియునునఖములు ♦ తరువాతచర్మంబు
నాల్గవనెలయందు ♦ గల్గునంత
సప్తధాతువులును ♦ చక్కగావెలయుచు
నైదవనెలయందు ♦ నమరునంత
వాక్కునాశికయును ♦ వరనేత్రయుగళంబు
కర్ణములుదయించు ♦ నిర్ణయముగ
తే॥ గీ॥ నంతనాకలిదప్పియు ♦ నరయగల్గు
నంచితముగనీమాయగ ♦ ల్పించునిట్లు
లక్కవర....... 109

సీ॥ ఆరవనెలయందు ♦ నరయంగజఠరాగ్ని
కంఠనాళంబును ♦ కడుపుగల్గు
ఏడవనెలలోన ♦ నేర్పడుపూర్ణమై
జీవప్రవేశంబు ♦ చిత్రముగను
జననిపీల్చెడిశ్వాస ♦ సాహాయ్యమునజీవ
మునుపిండమునచేరి ♦ ముదముమీర
యాగర్భకుహరాన ♦ నాజీవిమావిపై
గప్పగామెదలను ♦ కదలలేక
తే॥ గీ॥ జననిభుజియించునన్నర ♦ సంబుసార
మారగింపుచుజ్ఞానియై ♦ పెరుగుశిశువు
లక్కవర...... 110

సీ॥ తొమ్మిదెన్మిదినెల ♦ లమ్మగర్భంబున
శిశువట్లుజ్ఞానియై ♦ చెలగుచుండి
మావియన్ సంచిక ♦ మాటునజలములో
నిండుగాతోణికిలు ♦ చుండునట్టి
దుర్భరంబైనయా ♦ గర్భకూపమునుండి
తప్పివెల్వడునట్టు ♦ దారిగాన
కడలుచుమాతృభు ♦ క్తాహార జనితతి
క్తామ్లకషాయాదు ♦ లనుభవింప
తే॥ గీ॥ బాధనొందుచునిగ్గూర్చి ♦ పలుతెఱగుల
మొక్కినుతిసల్పునీవెనా ♦ దిక్కటంచు
లక్కవర....... 111

॥ ఓపరమేశ్వరా ♦ గోపాలనాకేమి
గతియనిశిశువంత ♦ వెతలబడుచు
లోకంబులోలెక్క ♦ లేకుండమీరిన
జన్మంబులెత్తితి ♦ జగదధీశ
నేను గోలినస్తన్య ♦ పానంబుగాంచగ
సప్తసాగరజల ♦ సమముగాదె
ఎందుగాంచినగాని ♦ యిలనాశ్మశానంబె
పరగనాజన్మభూ ♦ భాగమంత
తే॥ గీ॥ కొండగుహయందుజిక్కితి ♦ నిందుదయను
గావుమనుచును మొఱపెట్టు ♦ దేవమరియు
లక్కవర....... 112

సీ॥ యీగర్భనరకంబు ♦ నెప్పుడుదాటుదు
మలమూత్రములయందు ♦ మనగలేను
జన్మరాహిత్యాది ♦ సద్బోధచేగర్భ
నరకకూపమునకు ♦ మరలరాను
ఘోరపరిమాణంబు ♦ గుర్తెరిగితోనిడియుని
యింద్రియూర్ధ్యాదుల ♦ నెంచిచేసి
పదిమాసములునంత ♦ పదిలంబుగనుసిండ
దుర్గంధయుతమిందు ♦ దూటియుంటి
తే॥ గీ॥ గర్భనరకమునందొక్క ♦ ఘడియయైన
నిలుపలేననిశిశువంత ♦ కలువరించు
లక్కవర 118

సీ॥ అలధనంజయవాయు ♦ విలకసునుద్రోయంగ
శిసువధోముఖమౌచు ♦ చిత్రముగను
జంత్రిగాడాడింప ♦ జారినట్లాబొమ్మ
వగిదినిశిసువట్టె ♦ పడునుభూమి
రెండుహస్తంబులు ♦ దండిగాజోడించి
దండంబునిడుచునీ ♦ యండమరచి
తల్లియోనితటము ♦ తటుకునసోకంగ
పూర్వసుజ్ఞానంబు ♦ పోయియుంత
తే॥ గీ॥ కావుకావనియేడ్చును ♦ కర్మగతిని
పరగనిదియంతనీమాయ ♦ సరసిజాక్ష
లక్కవర...... 114

సీ॥ అరయగుదమునందు ♦ నాధారచక్రంబు
గణనాధుడధిపతి ♦ ఘనతగాను
అరువందలుహంస ♦ లరయంగనర్ణ
నాల్గుదళములచేత ♦ నమరునదియు
లింగంబునందుజె ♦ లంగుస్వాధిష్ఠాన
చక్రంబుదానికి ♦ సాధకుండు
నజుడగునార్వేలు ♦ హంసలర్ణగాగ
నారుదళములచే ♦ నమరుచుండు
తే॥ గీ॥ ఘనతనాభిని మణిపూర ♦ కంబువిష్ణు
డధిపుడాతనికినిహంస ♦ లారువేలు
దశదళంబులచక్రంబు విశదముగను
లక్కవర...... 115

సీ॥ హృదయమందునగాంచ ♦ సదమలనాహత
చక్రంబునొప్పునా ♦ చక్రమునకు
రుమ్రిడదృత్యుండు ♦ రూఢిగాహంసలు
నారువేలాతని ♦ కర్పణమగు
ద్వాదశదళములు ♦ తనగంగనొప్పును
కంఠప్రదేశాన ♦ ఘనవిశుద్ధ
చక్రంబురాజిల్లు ♦ పరవినద్దానికి
జీవుడధ్యక్షుడా ♦ జీవునకును
తే॥ గీ॥ వేయిహంసలు నర్పణ ♦ చేయవలయు
షోడశదళములునునట్టి ♦ శోభనొప్పు
లక్కవర...... 116

సీ॥ భూమ్రధ్యమంబున ♦ పొసగుచునాజ్ఞేయ
చక్రంబునొప్పును ♦ సరసముగను
నధ్యక్షుడీశ్వరుం ♦ డొచు హంసలువెయ్యి
ద్విదళములునుగల్గి ♦ దివ్యముగను
బ్రహ్మరంధ్రంబందు ♦ పరగసహాస్ర
చక్రంబుశోభిల్లు ♦ సత్యపదవి
నెలమిసహస్రహం ♦ సలు నర్పణంబట
సద్గురుమూర్తికి ♦ శాశ్వతముగ
తే॥ గీ॥ వేయిరేకులపద్మంబు ♦ విశదగతిని
కోటికోట్యర్కసత్కాంతి ♦ ధాటినలర
వెల్గుచుండునుపరమాత్మ ♦ వేడుకలర
లక్కవర...... 117

సీ॥ అరుచక్రములందు ♦ ననిలమానసముల
తోనెనసియుహంస ♦ మానకెపుడు
పరగనహర్నిశ ♦ మగయంగహంసోహ
మన్శబ్దమునచాల ♦ మహిమతోడ
శ్వాసనిశ్వాసగ ♦ చరియించునిరతంబు
నిదియోగవిదులచే ♦ నెరుగదగును.
నిదియెయోంకారంబు ♦ నిదిప్రణవబ్రహ్మ
సూత్రంబుబుధసేవ్య ♦ సుస్థిరంబు
తే॥ గీ॥ లీలచేనిరువదియొక్క ♦ వేలయూరు
నూరుమారులు విహరించు ♦ మేటితోడ
లక్కవర....... 118

సీ॥ బట్టబయల్పర ♦ బ్రహ్మంబునందున
ఆకాశమునుబుట్టె ♦ నరయనిట్టి
యాకాశమునబుట్టె ♦ నగ్నియునీయగ్ని
యందునగాంచంగ ♦ నప్పుబుట్టె
నీయప్పువలనను ♦ నిలగల్గెమరియున
య్యిలయందునోషధుల్ ♦ నెలమిపుట్టె
నోషధులందున ♦ నొనరనన్నముపుట్టె
నీయన్నమునగాంచ ♦ నెనుబదియును
తే॥ గీ॥ నాల్గులక్షలజీవులు ♦ గల్గెజగతి
నాయెనీరీతిసృష్టినీ ♦ మాయవలన
లక్కవర:..... 119

సీ॥ జీవుడహంకార ♦ చిత్తమనోబుద్ధు
లంతరింద్రియములై ♦ యలరునైదు
ప్రాణమపానము ♦ దానసమానముల్
వ్యానంబుననుపంచ ♦ వాయువులును
జ్ఞానేంద్రియములగు ♦ చక్షుశ్శ్రోత్రంబు
జిహ్వాఘ్రాణముత్వక్కు ! జెలగునైదు
శబ్దరూపరసముల్ ♦ స్పర్శముగంధంబు
పంచతన్మాత్రలై ♦ బరగువాక్కు
తే॥ గీ॥ హస్తపాదపాయూపస్థ ♦ లనగనివియు
పంచకర్మేంద్రియములన ♦ బరగునిట్లు
పంచవింశతితత్వముల్ ♦ మించియుండు
లక్కవర........ 120

సీ॥ సాంఖ్యయోగముగుర్తు ♦ సాధించుమనుజుండు
సమరసానందాఖ్య ♦ సాధకుండు
తారకయోగంబు ♦ తెరచుచుపరమార్థ
తత్వంబునెరిగిన ♦ తత్వవిదుడు
అమనస్కయోగంబు ♦ విమలసుజ్ఞానాత్మ
ఘనుడగుననుభవ ♦ జ్ఞానపరుడు
సాంఖ్యతారకములు ♦ చక్కగానమనస్క
యోగంబునెరిగిన ♦ యోగిగాంచు
తే॥ గీ॥ తనరనీవిశ్వరూపసం ♦ దర్శనంబు
అదియెగాదెబ్రహ్మానంద ♦ మనగబరగు
లక్కవర:..... 121

సీ॥ పంచముద్రలసూటి ♦ పరగశోధించియు
నాదబిందుకళల ♦ నాణ్యమెరిగి
షడ్చక్రములయందు ♦ చరియించుహంసను
భ్రూమధ్యమందున ♦ బొందుపరచి
లయముగావించెడి ♦ లక్ష్యార్థమునతాను
తన్నుతానైయున్న ♦ తలపునెరిగి
నెలమినాపోజ్యోతి ♦ నేననుతత్వంబు
గురుముఖంబునగాంచు ♦ గుర్తునిదియె
తే॥ గీ॥ పరమతారకయోగంబు ♦ పగలురాత్రి
తరచితత్వంబుగనుటెపో ♦ పరమయోగి
లక్కవర...... 122

సీ॥ నిర్వికారానంద ♦ సర్వజీవావాస
నిశ్శబ్దనిష్కర్మ ♦ నిర్గుణాత్మ
నిరతిశయానంగ ♦ నిర్ణేతనిరుపమ
నిత్యశుద్ధజ్ఞాన ♦ నిర్వికల్ప
నిర్విశేషామహా ♦ నిర్మలగుణాయుత
నిర్లేపయీశ్వర ♦ నిష్ప్రపంచ
నిర్వచనాసర్వ ♦ నిర్ణయనిరవయ
నిరుపద్రవానిత్య ♦ నిర్మలాత్మ
తే॥ గీ॥ ఆదికారణసకలవి ♦ శ్వాండరూప
నిగమగోచరపరమాత్మ ♦ నిష్కళంక
లక్కవర...... 123

సీ॥ విశ్వేశ్వరాశాశ్వ ♦ తైశ్వైర్య సంధాయి
విశ్వసురాధిప ♦ విశ్వనాథ
విశ్వరూపేశ్వరా ♦ విశ్వమోహనరూప
విశ్వజీవాధార ♦ విశ్వకర్త
విశ్వకారణగుణ ♦ విశ్వేశయీశ్వర
విశ్వలోకాధిప ♦ విశ్వదాత
విశ్వపరిభూపర ♦ మేశ్వరసర్వేశ
విశ్వముఖావాస ♦ విశ్వమూర్తి
తే॥ గీ॥ విశ్వసాక్షివిస్వామివి ♦ విశ్వమయుడ
భక్తహృత్పద్మసంవాస ♦ ధర్మవాస
లక్కవర...... 124

సీ॥ దానధర్మక్రియా ♦ తపజపంబులునీదు
స్మరణకుసమముకా ♦ జాలవెంత
తీర్థయాత్రలుపరిత ♦ దీపదానాదులు
నీనామభజనకు ♦ గానవీడు
యజ్ఞయాగాదులు ♦ నష్టభోగాదులు
నీనామచింతకు ♦ గానవీడు
సకలపురాణముల్ ♦ సంధ్యాదిసత్క్రియల్
నీనామనుడులకు ♦ గానవీడు
తే॥ గీ॥ పరమపావనమంగళ ♦ ప్రదముగాన
నామమహిమనువర్ణించ ♦ నాతరంబె
ధరనువేంకటరత్నాఖ్య ♦ దాసపోష
లక్కవర....... 125

సీ॥ ఇంపైనయీనూట ♦ యిరువదియెన్మిది
మహనీయపద్యముల్ ♦మౌక్తికములు
ప్రాసవిశ్రమములు ♦ బంగారుకొలుకులు
కూర్మిశబ్దంబులు ♦ గూర్పుటయును
పరమతత్వార్థము ♦ పచ్చలపతకంబు
నీయంకితంబను ♦ మేరుపూస
యీరీతిమౌక్తిక ♦ హారంబునే జేసి
ముదముతోనర్పించి ♦ మ్రొక్కులిడితి
తే॥ గీ॥ నందగోపాలనీకంఠ ♦ మందు మెరయ
నన్ను రక్షింపునినుసదా ♦ నమ్మియుంటి
లక్కవర....... 126

సీ॥ నెల్లూరుజిల్లాను ♦ కుల్లూరుపురమందు
జననమందితిబహు ♦ ఘనతగాను
బ్రహ్మవిద్యానంద ♦ పావనచరితులౌ
బలిజలందురుకుల ♦ పద్ధతులను
ఎన్నలక్కాకుల ♦ యింటిపేరందున
రామచంద్రాఖ్యుడౌ ♦ రమ్యయశుడు
అతని కాంత యరుక ♦ లాంబ యామిథునంబు
గనికనన్ సుతునిగా ♦ గానలోల
తే॥ గీ॥ పేరువేంకటరత్నమౌ ♦ సారసాక్ష
భక్తినీకిత్తుకాన్కనీ ♦ పద్యమాల
లక్కవర 127

సీ॥ యీదివ్యశతకంబు ♦ నెవ్వరువిన్నను
వ్రాసిచదివినట్టి ♦ వసుధజనులు
ధర్మార్థకామముల్ ♦ తత్వార్థసుజ్ఞాన
మాయురారోగ్యంబు ♦ అష్టభోగ
ములను పొందియుఘన ♦ మోక్షమందియుకృష్ణ
సన్నిధినుందురు ♦ సత్యముగను
నీరంబువదలియు ♦ క్షీరంబునొందెడి
హంసపోలికనువి ♦ ద్వాంసులెల్ల

తే॥ గీ॥ తప్పులన్నియుసవరించి ♦ యొప్పులుగను
దయతోమన్నించుడీనాము ♦ దాసుడనుచు
లక్కవర...... 128

సీ॥ గోపాలశ్రీకృష్ణ ♦ గోపరిపాలకా
మందరనగధీర ♦ మంగళంబు
నీరజదళనేత్ర ♦ నీలతోయదగాత్రి
మౌనిసన్నుతపాత్రి ♦ మంగళంబు
పాండవపాలనా ♦ భక్తజనోద్ధార
మదుసూదనాశౌరి ♦ మంగళంబు
కమలామనగఖేల ♦ కాంచనమయుచేల
మహనీయగుణశీల ♦ మంగళంబు

తే॥ గీ॥ మన్మధాకార యదు ♦ వీర మంగళంబు
మాధవానంతగోవింద ♦ మంగళంబు
లక్కవరపురపాలహి ♦ రణ్యచేల
వేణుగోపాల రుక్మిణీ ♦ ప్రాణలోల 129

శతకము సమాప్తము

గద్యము.

ఇది శ్రీమత్సరస్వతి నిశ్శ్రేతుక జాయమానకటాక్ష
వీక్షణాపవిత్ర శ్రీపైడిపాల్గోత్ర సనాతనమత
శ్రీ లక్కాకుల వంశపయః పారావార
రాకాసుధాకర రామచంద్రాగ్య
యరుక లాంబా సత్పుత్రవిబుధ
విధేయ శ్రీభగవత్కవిం క
టిత్నాఖ్య దాస భక్తిజ్ఞా
నవైరాగ్యానందసుబోధ
కరంబగుశ్రీమత్ లక్క
వరశ్రీవేణుగోపాల
శతకముసర్వము
సంపూర్ణము.

ఓమ్ సర్వేజన సుఖినోభవంతు
హరిః ఓమ్ తత్సత్ శాన్తి శాన్తి శాన్తిః
శ్రీకృష్ణార్పణమస్తు.



[illegible] కరమ్ । [illegible]
[illegible] గోపాల [illegible]
[illegible] ॥గీతా॥

భగవద్వాక్యార్థసిద్ధాంతమ్ । జగద్గురు [illegible] ।
సంగత్రియమూలతత్త్వాంతమ్ । సాంగంబుగనిగ [illegible]
పరమార్థం శ్రీ ॥గీతా॥

జననమరణపారాయణః । ఘనమనసానందాసంపూర్ణ [illegible]
మనోరంజన్మవతీకరణమ్ । భవపూర్ణం శ్రీ ॥గీతా॥

కలియుగమందుగ స్వస్థానం । సల్లార్యందల వ్యవస్థానం ।
ఉల్లాసమ్మరమందీ అస్మస్థానం । నిలవేరకల్పిత్మాన్నబ్యాని [illegible]
శ్రీకృష్ణార్పణవిధానం ॥గీతా॥

శ్రీభగవద్గీతసంకీర్తన నవరత్నమాల సమాప్తమ్,

ఓమ్। ఓమ్। ఓమ్।

నా ఆత్మానంద సోదరసోదరీమణులారా!

ఈగ్రంథమునగల వంశావళియు దేవాలయవర్ణనయు [illegible] శ్రీవేణుగోపాలశతకమునగల 12 పద్యములను [illegible] మరులుముద్రింతు।

లక్ష్మీవరపురపాల హే । కల్పవల్లి
వేణుగోపాలకృష్ణ । పాహిగోపాల

యని చదువవలయును.

ఇట్లు,
[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

(కఠోపనిషత్)

[illegible], రెండు, [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] 31800 [illegible]

[illegible]